వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 24 అక్టోబర్ 2025 | 16 పేజీలు





16లో

## జీ+1 తరహాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*
ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలంఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని,పట్టణ ప్రాంతాల్లో చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ+1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం తెలిపారు.



# అభివృద్ధి పనులలో నాణ్యత లోపించొద్దు..

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.. మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాకారం పనుల పరిశీలన... గడువు సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

2లో



*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర అభివృద్ధి పనులను అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టింది. ఆది వాసి సాంప్రదాయా లను గౌరవిస్తూ, ఆదివాసీ పూజారుల సలహాలు సూచనలతో గద్దెల ప్రాంతం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కదిలింది. ఈ క్రమంలో మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మేడారం కదిలారు.

## మరో విద్యార్థి ప్రాణాన్ని బలిగొన్న తేజస్వి స్కూల్



2లో

**నెల రోజుల గడువులో ఇద్దరు విద్యార్థులు మృత్యువాత**
**పాఠశాల ముందు ఆందోళనకు దిగిన బంధువులు**

వరంగల్ క్రైం ప్రభాతవార్త : హనుమకొండలోని నయీమ్ నగర్ తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గత నెల రోజుల గడువులో ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడడం స్కూల్ యాజమాన్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సెప్టెంబర్ 11న పదో తరగతి చదువుకునే విద్యార్థి జయంత్ వర్ధన్ అస్వస్తకు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆ ఘటన మరువక ముందే గురువారం నాలుగవ తరగతి చదువుతున్న బానోతు సుజిత్ ప్రేమ్ అనే విద్యార్థి మృతి చెందాడు.



2లో

## ఈ ప్రాంత వారసత్వాన్ని కాపాడుకోవడం మన బాధ్యత

**పురావస్తు ప్రదర్శనశాలను మరింత అభివృద్ధి పరుస్తా**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ సిటి ప్రభాతవార్త : వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన, ప్రదర్శనశాలను మరింత అభివృద్ధి పరిచి వరంగల్ కాకతీయుల కళా సంపద ను కీర్తించే విధంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వెనుకాల ఉన్న పురావస్తు ప్రదర్శన, పరిశోధనశాలను సందర్శించారు.

## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలో రూ.2.78లక్షలు రికవరీ

*బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలంలో 2024-2025 ఆర్థిక ఏడాదిలలో పనులకు గాను రూ.5కోట్లు కూలీల వేతనాలు చెల్లింపులు జరిగాయి. ఈ పనులపై గురువారం జరిగిన సామాజిక తనిఖీ గ్రామసభలో ఉన్నతాధికారులు చేసిన బహిరంగ విచారణలో రూ.2,78,651 రికవరీకి ఆదేశాలు జారీచేశారు. ఆడిట్ అధికారులు ఉపాధి పనుల నివేదికలు సభకు వివరించారు. బచ్చన్నపేట మండలంలోని రెండు పంచాయతీలలో నాటిన మొక్కలు ఎండిపోవడం, మాస్టర్లో తప్పిదాలు ఉండడం, హౌసింగ్ బిల్లులు చెల్లింపులు సరిగా లేకపోవడం, క్యాలిక్యు లేషన్ తప్పిదాలపై రూ 2,78,651 రికవరీ అధికారులు విధించారు.



16లో

# పడకల ఆసుపత్రి నిర్మాణానికి మేము అడ్డు కాదు : టిఆర్ఎస్



కొత్తగూడ అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి టిఆర్ఎస్ పార్టీ అడ్డు పడడం లేదని, విశాలమైన ప్రదేశంలో కట్టాలని డిమాండ్ చేస్తున్నామని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. గురువారం విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాలలో మండల కేంద్రానికి రెవెన్యూ భూమి అవసరమని గుర్తించి 15 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో జాయింట్ సర్వే చేయించి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఆ క్రమంలోనే ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా నిర్మాణం చేసుకొని రెండోసారి అధికారం వచ్చాక ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన రైతు వేదిక కూడా మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసుకున్నాం అన్నారు. అప్పుడు రానీ ఫారెస్ట్ అభ్యంతరాలు ఇప్పుడు ఎలా వస్తున్నాయని ఆయన కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించాడు. గత పది సంవత్సరాలలో మండలానికి 30 కోట్లతో ఏకలవ్య స్కూల్ మంజూరు చేసి తరగతులు ప్రారంభించి, ఏజెన్సీ ప్రాంతానికి వన్నె తెచ్చామని మండలానికి కోటి రూపాయలతో పోలీస్ స్టేషన్ నిర్మాణం, మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నూతన మండల గంగారం తో పాటు నూతన గ్రామ పంచాయతీలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30 పడకల ఆసుపత్రి మంజూరుకు కృషి చేసి మండల ప్రజల కల నిజం చేసింది బిఆర్ఎస్ పార్టీయే అన్నారు.అనువైన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నీ అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని డాక్టర్ మాలోతూ రవీందర్ మూడు ఎకరాల స్థలంలో నిర్మించాలని అడుగుతే అతనిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆస్పత్రి కోసం ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారులతో పిలిపించి జాయింట్ సర్వే చేసి మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. మూడెకరాల స్థలాన్ని బూచిక చూపెట్టి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల ప్రజలకు అవసరపడే అంగడిని ఆసుపత్రికి కేటాయిస్తే భవిష్యత్తులో గ్రామపంచాయతీ కి వచ్చే రెవెన్యూ ఆదాయం కోల్పోతుంది అని ఆయన ఆరోపించారు.గతంలో కేటాయించిన మూడెకరాల స్థలంలో ఆస్పత్రికి కేటాయిస్తే మండల ప్రజలకు అనుకూలంగా ఉంటుంది ఆయన అన్నారు.గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేశామని, ఇంటింటికి నల్ల కలెక్షన్లు ఇచ్చామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని దాంతోపాటు రైతుబంధు కూడా ఇచ్చింది కేసీఆర్ అని కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.అభివృద్ధి చేశామో లేదో మండల ప్రజలకు తెలుసునని కాంగ్రెస్ నాయకులకు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి రామన్నగూడ సర్పంచ్ మాజీ బానోతు సుగుణ కిషన్ అజ్మీర రజిత రమేష్ నాయక్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య బానోతు రవీందర్ మాజీ పిఏసీఎస్ చైర్మన్ గూగులోతు వ రాములు నాయక్ అజ్మీర రాజన్న జిమ్మిడి వెంకటేశ్వర్లు లంకలపల్లి శ్రీను యాదవ్ దూది కట్ల శ్రీనివాస్ ఆవుల రమేష్ స్పష్టం ఎల్లయ్య చెన్నూరి దేవేందర్ బొల్లు శ్రీను మాలోతు వీరన్న సంగి శివ కల్తి వీరస్వామి బానోతు పరమేష్ తదితరులు ఉన్నారు.

## ఈ ప్రాంత వారసత్వాన్ని

# కాపాడుకోవడం మన బాధ్యత

### పురావస్తు ప్రదర్శనశాలను మరింత అభివృద్ధి పరుస్తా

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ సిటి అక్టోబర్23** ప్రభాతవార్త వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన,ప్రదర్శనశాలను మరింత అభివృద్ధి పరిచి వరంగల్ కాకతీయుల కళా సంపద ను కీర్తించే విధంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వెనుకాల ఉన్న పురావస్తు ప్రదర్శన, పరిశోధనశాలను సందర్శించారు. అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు,శిల్పకళా సంపదను ఎంపీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ ప్రాంతపు వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎంపీ అన్నారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణా పనుల గురించి ఎంపీ ఆరా తీశారు. పురాతన శిల్పకళ, కాకతీయ శిలాశాసనాలు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని, వీటి సంరక్షణ కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేసి మరింత అభివృద్ధి పరుస్తామని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.అనంతరం జిల్లా పురావస్తు అధికారులు ఎంపీకి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు,శాసనాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బోనస్ బోగసేనా..?

### రూ. 500 లు సన్నాల పైసలేవి

### ఐదు నెలలుగా అన్నదాత ఎదురుచూపులు

### రూ.4.38 కోట్ల పెండింగ్ బకాయిలు

**కోనరావుపేట రూరల్,ప్రభాత వార్త:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పని చేస్తాయని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణ సాధ్యం కావడం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారిన రైతుల కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు నెరవేర్చకపోవడం తో రైతులు ఇబ్బం దులు పడుతున్నారు. సన్నాలు పండించిన రైతుకు క్వింటాలకు బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు రైతులకు అందించకపోవడంతో బోనస్ పైసలు ఇస్తారా.. లేక బోగసేనా అనే అనుమానాలు రైతుల్లో కలుగుతోంది. సన్నరకం వరిసాగు పంట వైపు రైతులను మళ్లించడానికి ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహలను ప్రకటించింది. సన్న రకం పంట సాగు చేసిన ప్రతి రైతుకు క్వింటాలు చొప్పున రూ.500 బోనస్ రైతు ఖాతాలో జమా చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో గత యాసంగి సీజను లో విక్ర యించిన సన్నరకం ధాన్యం బోనస్ కోసం ఐదు నెలలుగా రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికి,సన్నరకం బకాయిలు చెల్లించే ఊసే లేకుండా పోయింది. యాసంగి సీజన్లో 244 కొనుగోలు కేంద్రాల ద్వారా 44,767 మంది రైతుల నుంచి రూ.624.89కోట్ల విలువైన 2,69లక్షల మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దొడ్డు రకం ధాన్యం 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం 8,786 మెట్రికు ధాన్యం కొనుగోలు చేశారు. సన్నరకం ధాన్యం ఐకేపీ ద్వారా 7291 మెట్రిక్ టన్నులు, సింగిల్ విండోల ద్వారా 1,388 మెట్రిక్ టన్నులు, మెప్మా ద్వారా 105 మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సన్నరకం బోనస్ కోసం 1255 మంది రైతులు ఎదురుచూస్తున్నారు. రూ.4.38 కోట్ల బోనస్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి.ప్రభుత్వం ప్రకటించిన బోనసు కోసం సన్నాల సాగుపై రైతులు ఆసక్తి చూపారు. నెలలు గడిసిన బోనస్ పైసల్ రాకపోవడంతో వానాకాలంలో సన్నరకాల సాగును పూర్తిగా తగ్గించారు. గత వానాకాలం సీజన్లో 13వేల ఎకరాల్లో సన్న రకాల సాగు చేశారు. ప్రస్తుత వాన కాలం సీజన్లో 9,500 ఎకరాల్లో మాత్రమే సన్నలా సాగు చేశారు.వానకాలం సీజన్ 1.84 లక్షల ఎకరాలు వరి సాగు చేయగా,454 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. వీటిలో సన్న రకం 17 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇప్పటికైనా బోనస్ బకాయిలు విడుదల చేసి, రైతులకు మరింత సన్నాల వరి సాగు చేసేందుకు ప్రోత్సాహం అందించాలని కోరుతున్నాను.







## అభివృద్ధి పనులలో

# నాణ్యత లోపించొద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాకారం పనుల పరిశీలన.

### గడువు సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర అభివృద్ధి పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఆదివాసి సాంప్రదాయా లను గౌరవిస్తూ, ఆదివాసీ పూజారుల సలహాలు సూచనలతో గద్దెల ప్రాంతం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కదిలింది. ఈ క్రమంలో మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మేడారం కదిలారు. ఈ క్రమంలో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో అడుగడుగునా పరిశీలించారు.మేడారం సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి,నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్లు ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపిం చకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ దృఢంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరో విద్యార్థి ప్రాణాన్ని బలిగొన్న తేజస్వి స్కూల్

### నెల రోజుల గడువులో ఇద్దరు విద్యార్థులు మృత్యువాత

### పాఠశాల ముందు ఆందోళనకు దిగిన బంధువులు

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** హనుమకొండలోని నయీమ్ నగర్ తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గత నెల రోజుల గడువులో ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడడం స్కూల్ యాజమాన్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సెప్టెంబర్ 11న పదో తరగతి చదువుకునే విద్యార్థి జయంత్ వర్ధన్ అస్వస్తకు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆ ఘటన మరువక ముందే గురువారం నాలుగవ తరగతి చదువుతున్న బానోతు సుజిత్ ప్రేమ్ అనే విద్యార్థి మృతి చెందాడు. కింద పడిపోయిన విద్యార్థిని హాస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి బ్రెయిన్ డెడ్ కావడంతో చనిపోయాడని నిర్ధారణ చేశారు. మానసిక వత్తిల్లు పనిష్మెంట్ కారణాలతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తోటి విద్యార్థుల ద్వారా ప్రచారం జరుగుతోంది. విద్యార్థి బంధువులు అబ్బాయి అస్వస్థకు గురి కావడం ఏంటని ఉదయం స్కూల్ కు పంపేముందు చలాకీగా ఉన్నాడు ఇప్పుడు బ్రెయిన్ క్లాట్ కావడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావాలనే ర్యాంకుల కోసం పిల్లలను మానసికనగా వత్తిడి చేయడం, గ్రౌండ్లో వరుగులు పెట్టించడం లాంటివి చేయడంతో అబ్బాయిలు చనిపోతున్నారని విద్యార్థి సంఘల నాయకులు హెచ్చరిస్తున్నారు. లేని పోనీ పనీస్మెంట్స్ విధించడమే కాకుండా అస్వస్థకు గురైనా నిరక్ష చేయడంతోనే అబ్బాయిలు చనిపోతున్నారని తేల్చి చెబుతున్నారు. గత అబ్బాయి మరణం ఎంతవరకు విచారణ చేశారేమో అని నాయకులు పెదవి విరుస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేయడం కాకుండా సమగ్ర విచారణ చేసి పాఠశాల యాజమాన్యం పై కఠినంగా శిక్సించాలని కోరుతున్నారు. అప్పుడే ఇలాంటి సంఘటనలు ఇతర విద్యార్థులకు జరగకుండా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని తదువరి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బిక్షం గౌడ్ ను పరామర్శించిన వాకర్స్

*తొర్రూరు అక్టోబర్ 23 ప్రభాతవా*

తొర్రూరు పట్టణానికి చెందిన వాకర్స్ సభ్యుడు తాళ్లపల్లి బిక్షం గౌడ్ తల్లి తాళ్ల పెల్లి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.యతి రాజారావు పార్కు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ బృందం శుక్రవారం



కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. పరామర్శించిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, కోశాధికారి మాదాసు రాములు, ఉపాధ్యక్షులు కిన్నెర యాకయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ పెరుమాండ్ల రవి గౌడ్,గౌరవ సలహాదారులు రాయిశెటి వెంకన్న, బోడ బాలాజీ నాయక్, మోడం సోమ నర్సయ్య, ఎనగందుల శ్రీనివాస్, రాయిశెటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్‌లను ప్రారంభించిన మార్కెట్‌చైర్మన్

*చిల్పూర్, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు గురువారం మార్కెట్ చైర్మెన్ లావణ్య శిరీష్‌రెడ్డి చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, దూదిపాల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పిఏసీఎస్, ఐకెపి సెంటర్లను నష్కల్, దేశాయ్‌తండా,



కిష్టాజిగూడెం, ఫతేపూర్, రాజవరం గ్రామాలలో ప్రారంభించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారుల చేతులలో మోసపోవద్దు అన్నారు. పండించిన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్‌లలో తేమ శాతం లేకుండా ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు రేటునూ రైతులు అందుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు గడ్డమీది సురేష్, మాజీ ఎంపీపీ సరిత, బాలరాజ్, సురేష్, వెంకటేష్, శోభ, ఉమ్లా నాయక్, చింత ఎల్లయ్య, వెంకటేష్, స్వామి నాయక్, శ్రీనివాస్, రమేష్, రుప్లో నాయక్, రవి, యాదగిరి, కిషన్ రెడ్డి,సుధాకర్ వెంకటయ్య, రాజు,ఏ పి ఓ నరేందర్, ఏఈఓ వినయ్ కుమార్, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఏబీవీపీ స్వాగతం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీశాఖ ఆధ్వర్యంలో సీపీజిఇటి- 2025 నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ




హెల్ప్ డెస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులందరికీ వారి యొక్క అడ్మిషన్ ప్రక్రియలో సహకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొన్నారు. అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, సీనియర్ నాయకులు ఆగపాటి రాజకుమార్, చెట్ల సతీష్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ శిబిరానికి కేయూ వాలంటీర్ల ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ శిబిరానికి వాలంటీర్ల ఎంపిక నవంబర్ 18 నుండి 27వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో నిర్వహించే జాతీయ అడ్వెంచర్ క్యాంపు కు వాలంటీర్ల ఎంపిక కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎంపికలో భాగంగా శరీర ధృఢత్వం పరీక్షలు, రెండు కిలోమీటర్ల రన్నింగ్ తో పాటు హిందీ, ఇంగ్లీష్‌లో భాష పరిజ్ఞానం పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి కేయూ నుంచి ఐదుగురు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలను ఎంపిక చేసినట్లు తెలిపారు.



## గొల్లపల్లి కుమారస్వామి మృతి పార్టీకి తీరని లోటు

### -ఘన నివాళులర్పించిన పార్టీ నాయకులు

*నర్మెట, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామిగౌడ్ అకాల మరణం కాంగ్రెస్‌పార్టీకి, జిల్లాప్రజలకు తీరని లోటు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం నర్మెట మండలం మచ్చుపహాడ్ గ్రామంలోని గొల్లపల్లి కుమారస్వామి భౌతికకాయాన్ని కొమ్మూరిప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల అచెంచలమైన విశ్వాసం, ప్రజలపట్ల అపారమైన సేవాభావం కలిగిన నాయకులు కుమారస్వామి అని, పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారని, ఆయన చేసినసేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మీ, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి పరీదుల యాదయ్య, మాజీ ప్రజాప్రతినిధులు ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, తేజావత్ గోవర్ధన్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, నర్సా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

### - వీసీ చాంబర్‌లో ఎస్ఎఫ్ఐ ధర్నా

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు, గురువారం రోజున ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో వీసీ చాంబర్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు సమస్యల మీద నిలదీస్తే వారి యొక్క డిపార్ట్మెంట్ ఏమిటని విద్యార్థులను బెదిరిస్తూ వారి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. దసరా పండుగ పేరు మీద ఐదు రోజులు సెలవులు ప్రకటించి యూనివర్సిటీ హాస్టల్స్‌కు నెలరోజుల దాకా సెలవులు పొడగించి విద్యార్థుల ను చదువు కోకుండా చేస్తున్నారన్నారు. గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జశ్వంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని న్యూ పిజి బాయ్స్ హాస్టల్స్ అలాగే జగ్జీవన్ హాస్టల్స్‌లో విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా క్లీన్ చేసేవారు యూనివర్సిటీలో లేరన్నారు సమస్యలపైన అడుగుతే విద్యార్థి సంఘాల పైన తప్పుడు ఆరోపణలు హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్ చేస్తున్నారన్నారు జగ్జీవన్ హాస్టల్లో గత నెల రోజుల నుండి వాటర్ రావడం లేదన్నారు విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారన్నారు. న్యూ పిజి బాయ్స్ హాస్టల్ కు ఇద్దరు జెడిలు ఉన్న ఏం లాభం లేదన్నారు హాస్టల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ దగ్గర కొత్తగా ఏర్పాటైన మెస్ ఓపెన్ చేయాలని చెప్పినా కూడా పట్టించుకోవడం లేదన్నారు కొంతమంది యూనివర్సిటీలో కులం పేరుతోటి చెలమణి అవుతున్నారన్నారు విద్యార్థి సంఘాలను కించపరుస్తూ విద్యార్థుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ యూనివర్సిటీ అధికారులు రాజ్యమేలుతున్నారు అన్నారు బాయ్స్ కామన్‌మిస్ అలాగే గర్ల్స్‌మెస్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. గత వారం రోజుల నుండి మెను పాటించకుండా వారికి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం మెస్సులో విద్యార్థులు భోజనం తిందామంటే ప్లేట్స్ కూడా లేవు అన్నారు ఈ సమస్యలపై గతంలో హాస్టల్ డైరెక్టర్ కి చెప్పిన కూడా పట్టించుకోవడం లేదన్నారు గత ఐదురోజుల క్రితం న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు తెలియకుండా 150 రూముల తాళం బుర్ర లను ఐరన్ మిషన్తో కోసి వేశారన్నారు. హాస్టల్లో శానిటైజేషన్ లేదు, మరమ్మత్తులు లేవు. వర్షం పడుతున్న సమయంలో వర్షం నీరు అనేది రూమ్‌లోకి రావడం జరుగుతుందన్నారు. అలా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఓల్డ్ ఫార్మసీ హాస్టల్లో పైనుంచి పెచ్చులూడి పడడం వర్షపు నీరు రావడం అనేక సమస్యలు ఉన్నాయి. విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయాందోళన పడుతున్నటువంటి పరిస్థితి ఉంది. అన్నారు అనేకసార్లు మరమ్మతులు చేస్తామని చెప్పి నిధులు పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుంది. గతంలో తప్పుడు లెక్కలు, అధిక బిల్లులు వేయడం జరిగింది. అయినా ఎటువంటి అభివృద్ధి లేదు. దీనికి ప్రధానమైన కారణం హాస్టల్ డైరెక్టర్, న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్లు వారిపైన ఎంక్వైరీ కమిటీ వేయాల్సిందిగా విద్యార్థి సంఘాలుగా విద్యార్థులు గా కోరుతున్నామన్నారు. అనంతరం విసితో పలు సమస్యలు మాట్లాడి విద్యార్థుల సమస్యలను పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ జేడీలను సస్పెండ్ చేయాలన్నారు విసి విచారణ జరిపి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సందర్భంగా వారు తెలిపారు కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు రణదీప్ రాహుల్ సూరజ్ నాగరాజ్ రాజేష్ సునీల్ పవన్ అనుపు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

వారోత్సవాల సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అవగాహన



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఇందులో భాగంగా పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్, డయల్ 100, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న సెట్ ఏ విధంగా పనిచేస్తుందో వారికి ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు గురువారం ఓపెన్ హౌజ్


మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 23, ప్రభాతవార్త



పలిమెల పోలీస్ స్టేషన్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పలిమెల ఎస్సై జంగిలి రమేష్ ఆధ్వర్యంలో పంకెన కేజీబీవీ విద్యార్థులకు గురువారం ఓపెన్ హౌజ్ నిర్వహించారు. విద్యార్థులకు పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్, డయల్ 100, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న పలు రికార్డులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఎన్నిక

-మండల అధ్యక్షులుగా రామగిరి రాజు



**మహాముత్తారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త** మహాముత్తారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులనిగా లింగమళ్ళ సదవలి రావ్, అధ్యక్షులుగా రామగిరి రాజు, ప్రధాన కార్య దర్శులుగా పులియాల సురేష్, లింగమల్ల శంకర్, భూతం మధుకర్, ఉపాధ్యక్షు లుగా పంగ సురేష్, ఉయ్యాల రాజ్ కుమార్, శంకర్, కార్యదర్శిగా రేవేలి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా చాట్ల అంజిబాబు, కార్యనిర్వహణ కార్యదర్శిగా పొడెం దామోదర్, ప్రచార కార్యదర్శిగా గుండు ధర్మ, కార్యదర్శిగా వేల్పుల రావణ్, కార్యవర్గ సభ్యులుగా నగేష్, తాళ్లపెల్లి లక్ష్మణ్, మంతెన రాజబాబు, పంగ సురేందర్, రామిల్ల సురేష్, రేణిగుంట్ల సంతోష్, పుట్టల పోచయ్య, ముఖ్య సలహాదారుగా గంధం రాజేష్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కార్యవర్గ సభ్యులు లింగాల రామన్న, సింగరేణి ఎస్సీ, ఎస్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు రాజలింగం, ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్నలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పర్శవేణి నగేష్ యాదవ్

-యూత్ కాంగ్రెస్ పలుగుల గ్రామ కమిటీ ఎన్నిక..

-గ్రామశాఖ అధ్యక్షునిగా మంద వినోద్



**మహదేవపూర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీనుబాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలతో పలుగుల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మహదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్శవేణి నగేష్ యాదవ్ తెలిపారు. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా మంద వినోద్, ఉపాధ్యక్షులుగా నిట్టూరు శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మానేం చిన్నసాగర్, కార్యదర్శిగా పూతల చంద్రశేఖర్, కోశాధికారి పానేం రాజ్‌కుమార్, అధికార ప్రతినిదిగా లేతకరి శంకర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా నిట్టూరు సంతోష్‌లు ఎన్నికైనట్లు నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఉత్సాహంగా పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు మానేం మహేష్, మాజీ సర్పంచ్ ఒద్ది చంద్రయ్య, మచ్చ రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2కె రన్‌ను విజయవంతం చేయాలి

-కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి

-25న కాళేశ్వరం పోలీస్ ఆధ్వర్యంలో 2కె రన్..



**మహదేవపూర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరుల స్మారకార్థం సందర్భంగా ఈనెల 25న కాళేశ్వరం గ్రామంలో ఉదయం 5 గంటలకు 2కె రన్ నిర్వహించ బడుతుందని కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సై తెలిపారు. విజేతలుగా నిలిచిన వారికి తగిన పురస్కారాలు అందించడం జరుగుతుందని వారు అన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

మల్హర్‌రావు, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మల్లారం గ్రామ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ అధికారిణి శ్రీజ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి చేలకల రాజు యాదవ్ అధ్యక్షతన ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఉపాధి హామీ పనులపై గ్రామ సభ నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తింపుకై గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుష్మ, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి సొసైటీ చైర్మన్ పరామర్శ

మల్హర్‌రావు, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన ఇప్ప రాజమోళి-సుమలతల కూతురు పూజీత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ బుధవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై పూజీత మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. పూజీత చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ అడువాల మహేష్, నాయకులు అడువాల శ్రీనివాస్, అడువాల సురేష్, ఇప్ప సత్తయ్య, అజ్మీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో హనుమాన్ సెంటర్

-మండలకేంద్రంలో కనీస వసతులు కరువు..



మల్హర్‌రావు, అక్టోబర్ 23, ప్రభాతవార్తమల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రధాన కూడలి అయిన హనుమాన్ సెంటర్లో అంధకారం అలుముకుంది. మండల కేంద్రానికి ప్రధాన కూడలిగా ఉన్న సెంటర్లో కనీస లైటింగ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. సాయంత్రం సమయంలో వివిధ అవసరాల నిమిత్తం, నిత్యవసరాల కొనుగోలు నిమిత్తం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హనుమాన్ సెంటర్‌కు వస్తూ ఉంటారు. అలాంటి కీలకమైన సెంటర్లో లైటింగ్ ఏర్పాటు చేయడంలో గ్రామపంచాయతీ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ పాలనకు హనుమాన్ సెంటర్ అంధకారం నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి లైటింగ్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మల్హర్ ప్రీమియర్ లీగ్‌కు బాలాజీ నాయక్ టీషర్ట్స్ అందజేత

మల్హర్‌రావు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండలంలోని వల్లెంకుంటలో మొదటి సారి నిర్వహిస్తున్న ఐదు మండలాల స్థాయి మలహార్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీకి బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్ గురువారం మలహార్ మండల రాయల్ ఐకాన్ టీంకి టీ షర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఆయూబ్ ఖాన్, వల్లెంకుంట మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, అడ్వాలపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీరా శంకర్, మాజీ వార్డు మెంబర్ బానోత్ రాజేందర్, బానోత్ సమ్మయ్య, అజ్మీరా దేవేందర్, టోర్నీ ఆర్గనైజర్స్ మహేష్ రెడ్డి, గడ్డం ప్రేమ్‌తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.



## దౌలత్‌నగర్ గ్రామకంఠం భూమిపై ఎస్ఐ కౌన్సెలింగ్

పర్వతగిరి, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలోని గ్రామకంఠం భూమికి సంబంధించిన మూడు ఎకరాల ఏడు గుంటల స్థలం చట్టపరంగా పర్వతగిరి గ్రామానికి చెందిన చిదురాల వేణు గోపాల్ కుటుంబ సభ్యులకు కోర్టు తీర్పు అనుసరించి సర్వహక్కులు ఉంటాయని పర్వతగిరి ఎస్.ఐ బి ప్రవీణ్ తెలిపారు. గ్రామ కంఠం భూమి ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన లబ్ధిదారులు చెత్తాచెదారం ముళ్ళ చెట్లను చదును చేస్తున్న వ్యక్తులను గ్రామానికి చెందిన పలువురు అడ్డుకున్నందున సంబంధిత లబ్ధిదారులు 100 డయల్ ద్వారా పోలీసులను ఆశ్రయించగా గ్రామకంఠం భూమి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను పరిశీలించిన స్థానిక ఎస్సై బి ప్రవీణ్ ఇరువురిని గురువారం పోలీస్ స్టేషన్కు రప్పించి స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. సదరు వేణుగోపాల్ వద్దనుండి కల్లెడ గ్రామానికి చెందిన సంపెల్లి వెంకటేశ్వరరావు కొనుగోలు చేయడం జరిగింది, వెంకటేశ్వరరావు ద్వారా కొనుగోలు చేసిన సుమారు 50 మంది కొనుగోలుదారులకు కూడా అవే హక్కులు సంక్రమిస్తాయని, కౌన్సిలింగ్ ద్వారా కొనుగోలుదారులు తమ పనులను చేయకుండా అడ్డుకున్న అధికార పార్టీ కార్యకర్తలకు పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ కౌన్సిలింగ్ ద్వారా సర్వహక్కులు కలిగి ఉన్న వారిని ఇబ్బందులు కు గురి చేయకూడదని సూచించారు. జిల్లా కోర్టు తీర్పు పై కోర్టులకు వెళ్లవచ్చు అంతేకానీ కొనుగోలుదారులకు ఇబ్బందులు కలిగిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. కొనుగోలుదారులైన ప్లాట్ల యజమానులు వారికి కలుగుతున్న ఇబ్బందిపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా ఈ కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించారు.

## జీఎంపీఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



నవంబర్ 9న నర్సంపేట పట్టణంలో పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరుగు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట గెస్ట్ హౌస్ నందు జీఎంపీఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు, అనంతరం జీఎంపీఎస్ మండల అధ్యక్షులు రాజులపాటి సూరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్లినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతు న్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు, తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు, ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, జక్క రవి,మండల కార్యదర్శి దాడి రాజు మండల ఉపాధ్యక్షులు పైడిపల్లి కొమురయ్య, గజ్జి కుమారి, సహాయ కార్యదర్శి తోటకూరి ఐలయ్య, కర్జన శ్రీను, గండ్రకోట అనిల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద రైతులకు సూచించారు.గురువారందుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి, ముద్దునూరు, బంధంపెల్లి గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని అన్నారు.ఆధార్ నంబర్‌తో స్వీయ నమోదుతో పాటుమార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి, క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు.ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్‌బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నా రు.పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్‌ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.నాణ్యమైన పత్తికి మంచి మద్దతు ధర రూ.8110 వస్తుందని తెలియచేశారు. పత్తి ఏరడానికి కాటన్ బ్యాగ్స్, పాత చీరలు వాడాలని, ప్లాస్టిక్ సంచులు వాడరాదని, తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్స్, మరియు ప్రైమరీ స్కూల్స్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి మాధవి మరియు ఏఈఓ లు హనుమంతు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పోరాటానికి ఏకం కావాలి

నర్సంపేట, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ రిజర్వేషన్ల సాధనకై ఉద్యమించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ అన్నారు. గురువారం ముదిరాజ్‌వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై బిసి రిజర్వేషన్ల పోరాటం రాష్ట్రంలో రోజు రోజుకు ఉధృతం అవుతున్న సందర్భంగా బిసిలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు బిసి రిజర్వేషన్ల పోరాటం ఉగ్రరూపం దాలుస్తుందని ఈ అవకాశాన్ని ఒడిసి పట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనుకు పుట్టే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సకలజనుల సమ్మె తరహాలో బిసి జెఏసి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల జెండాలు పక్కన పెట్టి బిసి జెఏసి ఆధ్వర్యంలో బిసి జెండాలు పట్టుకుని రిజర్వేషన్లు సాధించుకునే వరకు ఉద్యమం చేసే సమయం ఆసన్నమైనదని అన్నారు. వరంగల్ గడ్డ అంటేనే పోరాటాల పురిటిగడ్డ అని అందులో నర్సంపేటకు ప్రత్యేక స్థానం ఉంటుందని గుర్తుచేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా బిసి లు కులాలకు అతీతంగా మేల్కొని 42 శాతం రిజర్వేషన్ల పోరాటంలో ఇప్పటికైనా బిసి లు రాజకీయ పార్టీలకు అతీతంగా జెండాలు పక్కన పెట్టి కులాలకు అతీతంగా అందరూ ఏకమై బిసి జెండాలు పట్టుకుని ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ కార్మిక సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్‌లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలలో రెఫరీగా కోట రాంబాబు

నర్సంపేట, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



జడ్‌పిహెచ్‌ఎస్ బాయ్స్ నర్సంపేట హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గా విధులు నిర్వహిస్తున్న కోట రాంబాబు దక్షిణ భారత జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎంపికైనట్లు బాయ్స్ హైస్కూల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య తెలిపారు ఈ పోటీలు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు కర్ణాటకలోని దవనగిరి లో జరుగుతాయని ఆయన తెలిపారు 31వ దక్షిణ భారత జాతీయస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డికి, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తికి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్‌కి ధన్యవాదాలు తెలిపారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



మండలంలోని కొండైలపల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు గోనె సంజీవ రెడ్డి, గోనె వీర స్వామి తండ్రి గోనె రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి పాల్గొని రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్,మాజీ సర్పంచ్..మామిళ్ళ మోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు తౌటి రెడ్డి రాజి రెడ్డి,,పాక్స్ డైరెక్టర్ కొనకంటి వీరమల్లు, మాజీ ఎంపీటీసీ జన్ను జయ రావు, నల్ల బెల్లి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగెల్లి శ్రీను వాస్, నాగెల్లి ప్రకాష్,పెద్దబోయిన బిక్షపతి, పుచ్చ కాయల మల్ల రెడ్డి,ఊరటి నరేష్, రాధారపు నరేష్, సామల రాజు,ఊరటి వీరస్వామిలతో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ నాయకుల అరెస్టులు అమానుషం



నర్సంపేట, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

బీసీ కులస్తుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం అమానుషమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్ అన్నారు. బీసీల హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి తరలివెళ్లకుండా పోలీసుల ముందస్తు అరెస్టులు సరికాదన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ హక్కుల సాధన కోసం శాంతియుత ఉద్యమాలు చేపడుతుంటే పాలకపక్షాలు వాటిని అనిచివేయడం ఎంతవరకు సమంజసమని, సమాజంలో వెనుకబాటు తనంలో ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్‌తో పాటు మరికొంత మంది పోలీసులు అరెస్టు చేశారు.

## కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నెక్కొండ, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



నెక్కొండ చల్ల గోదాం కార్మికుడు ఏడవ టోలి సభ్యుడు ఏపూరు గ్రామస్తులు నూరినేని గోవర్ధన్ చనిపోయాడని చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు కార్మికుల సమక్షంలో గోదాం యజమాని చల్ల శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయంగా 50 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో గోదాం మొఖధం మాందాటి శ్రీనివాస్, టోలి పెద్దమనుషులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వలన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడం అబార్షన్ కావడం జరుగుతుందని అన్నారు. రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్తాయి పెల్లి డాక్టర్ రామారావు ఎస్ శేఖర్, ఎల్ ఎస్ ఏ రాఘవేందర్, ఎండి శంషుద్దీన్, గోపాలమిత్రలు ఎన్ వీరు, తలారి బాలేష్, రైతులు పాల్గొన్నారు.

## నేర విధానాలు మారాయి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ భాస్కరరావు



యాదగిరిగుట్ట అక్టోబర్ 23, ప్రభాతవార్త :

ఆధునిక సాంకేతిక యుగంలో నేర ప్రవృత్తి మారింది. కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నేరస్తుల మోసాలకు బలికాకుండా స్వీయరక్షణ పెంపొందించుకోవాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కరరావు సూచించారు. యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పెద్ద కందుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు సీసీ కెమెరాల యొక్క విశిష్టతను చైన్ స్నాచింగ్ గురించి, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కలిగించి సోషల్ మీడియా వల్ల జరుగుతున్న ఫ్రాడ్స్ మరియు డిజిటల్ అరెస్ట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించి అట్టి ఫ్రాడ్స్ బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేసి, గ్రామ యువకులు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి సంఘటనలు జరిగినచో పోలీసు వారికి సమాచారం ఎలా ఇవ్వాలి అని 112 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



యాదగిరిగుట్ట, అక్టోబర్23, ప్రభాతవార్త:

మాసాయిపేట గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పి సీఈవో శోభారాణి గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది ని ఆదేశించారు. గురువారం మాసాయిపేట గ్రామాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి గ్రామంలోని ప్రాథమిక అంగన్వాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని స్టాకును పరిశీలించారు. పిల్లలతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు యాదగిరిగుట్ట లోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. సంతోషం వ్యక్తం చేశారు.

## మేకల అశోక్ స్మారక కాటారం ప్రీమియర్ లీగ్

కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో సీనియర్ క్రీడాకారుడు మేకల అశోక్ (అప్పి) స్మారక కాటారం ప్రీమియర్ లీగ్ కాటారం (గ్రామపంచాయతీ స్థాయి) క్రికెట్ టోర్నమెంట్‌ను జీసీఏ (గారెపల్లి క్రికెటర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జీసీఏ క్రికెట్ క్రీడాకారులు మాట్లాడుతూ.. మేకల అశోక్ చాలా మంచి క్రీడాకారుడు అని, చిన్నవయసులో అప్పి క్రికెట్ ఆడుతుండగా అతని ఆటను చూసి చాలా నేర్చుకున్నామని, మాలాంటి చాలామంది క్రీడాకారులకు క్రికెట్ పట్ల అవగాహన కల్పించిన గొప్ప క్రికెట్ క్రీడాకారుడు అని తెలియజేస్తూ మేకల అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని మేకల అశోక్ ఒక గొప్ప క్రికెట్ క్రీడాకారుడు వారి పేరుతో ఇలా క్రికెట్ టోర్నీ పెట్టడం చాలా బాధాకరం మని వారిని గుర్తుచేసుకున్నారు. తోటి క్రీడాకారుని అకాల మరణం మమ్మల్ని ఎంతగానో కలిచి వేసిందని వారు భౌతికంగా మా నుండి దూరమైన క్రీడాకారుల మనసులో వారు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేస్తూ అంతకముందు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త



నెక్కొండ మండలం మైబునాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమ్లా నాయక్, రెడ్లవాడ మాజీ సర్పంచ్ హేమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల చెక్ పోస్ట్ లో పత్తి తేమ మిషన్ ఏర్పాటు

కారేపల్లి: అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధిలోని ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద పత్తి తేమ శాతం కొలుచు మిషన్ ఏర్పాటు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పత్తి రైతుల సౌకర్యార్థం ముచ్చర్ల చెక్ పోస్ట్ నందు ఏర్పాటు చేసిన మార్చర్ మీటర్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ లో పత్తి అమ్మటానికి వెళ్ళు రైతులు పత్తి తేమ శాతంను ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేసుకోవచ్చన్నారు. తేమ శాతం వచ్చిన తర్వాతనే సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకువెళ్లాలని ఆయన కోరారు.




## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి




నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రామకృష్ణ తెలిపారు. వరంగల్ ఓసీటీ మైదానంలోని బుధవారం నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్‌ఐ ఉమ్మడి జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నర్సంపేట 9వ తరగతిలో చదువుతున్న విద్యార్థులు అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో జీ.అజయ్, వీ.నాగరాజు ఎంపికయ్యారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, రూప్సీ, రామకృష్ణ, రాజేష్, ఖాజాపాషా, సురేందర్, చంద్రమోహన్, మానస, కౌసల్య తదితర విద్యార్థులు అభినందించారు.

## అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు



దుగ్గొండి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని బీసీల హక్కులు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గవర్నర్ అలసత్వాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ జేఏసీ చైర్మన్ బందారు ప్రకాష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ లను దుగ్గొండి మండలంలోని వారి నివాసాల వద్ద ఉదయం ఆరు గంటలకు అరెస్టు చేసి దుగ్గొండి మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కడారి సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఇటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ నిర్వహించబోయే ప్రతి కార్యక్రమాలకు బీసీ లు చురుకుగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాలు ఆపబోమని తెలిపారు. ఇక ముందు జరగబోయే కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీలు అందరూ ఐకమత్యంతో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



పింజరమడుగు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశు సమర్థక శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. పాడి రైతులకు గాలికుంటు టీకాల ప్రాధాన్యత ను వివరించారు. జిల్లా పశు వ్యాధి నిర్ధారణ అధికారి డాక్టర్ అరుణ వారి బృందం గేదెలు, ఆవుల నుండి ముంద స్తుగా రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.నాగులు, ట్రైనీ డాక్టర్లు, సిబ్బంది రాంబాబు, శిరీష, వంశి, జానీ, ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# బిసి 42 శాతం రిజర్వేషనన్ ల అమలకు అడ్డుపడుతున్న బిజెపి

బీసీ రిజర్వేషన్స్ కేంద్రం ఆమోదించాలి.
ఆర్డినెన్స్ పై గవర్నర్ వెంటనే సంతకం చేయాలి.
సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య



**ప్రభాతవార్త ఏటూరు నాగారం అక్టోబర్ 23 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తొక్కి పదు తుందని రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అనుకూలమే అంటూ కేంద్రంలో అడ్డుకుంటు దొంగ నాటకాలు ఆడుతున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీరయ్య మోడీ ప్రభుత్వ నిరంకుశ పాలనపై మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది వివాదంగా మారిందన్నారు నామినేషన్లు వేసి చివరికి కోర్టు తీర్పుతో ఎన్నికలు ఆగిపోవడం కేంద్ర ప్రభుత్వ కుట్రే అన్నారు. రిజర్వేషన్లు అమలను పక్కనపెట్టి పాత పద్ధతిలోనే ఎన్నికలు జరపాలని కోర్టు చెపుతున్న పాత పద్ధతిలో జరపాల లేక 42!! రిజర్వేషన్ అమలయ్యాక ఎన్నికలు నిర్వహించాలని సందిగ్దంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గతంలో కోర్టు 50 శాతం కంటే రిజర్వేషన్లు మించోద్దని చెప్పిన తీర్పుని పట్టుకొని రిజర్వేషన్ అమలు కావద్దని అనుకునే వాళ్ళందరూ కోర్టు తీర్పుని రాజకీయంగా చేస్తూ ఎవరి ఓట్ల కోసం వారు ప్రకటనలు చేస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజలకు బిజెపి ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక సాంఘిక అధ్యయనాలను పరిశీలించి పూర్తి సమాచారాన్ని సేకరించి దాని ఆధారంగా రిజర్వేషన్ పెంచుకోవచ్చని నిబంధన కోర్టు విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాను సారం కులగనన చేసి మొత్తం సమాచారాన్ని సేకరించి కమిషన్ కు పంపిస్తే కమిషన్ విశ్లేషణ చేసి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయవచ్చుని సిఫారస్ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా శాసనసభ ముందు ఉంచిందన్నారు శాసనసభలో బీజేపీతో సహా ఎవరు వ్యతిరేకించలేదన్నారు. కానీ శాసనసభ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి సలహా కోసం ప్రతిపాదన పంపిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ 42 శాతం రిజర్వేషన్ అమలను తొక్కి పట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇంత కుట్ర చేస్తుందో తెలంగాణ ప్రజలకు తెలపా లన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వృద్ధులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రపంచ దేశాలలో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రకమైన చర్యలు చేపట్టకుండా వృద్ధులను చూసుకొని వారిని జీతాలు కట్ చేస్తామని చెప్పడం సరైనది కాదని అన్నారు . అనంతరంసిపిఎం జిల్లా కార్య దర్శి బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ జిల్లాలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని ఆలుబాక నుండి వై జంక్షన్ వరకు మరియు మంగపేట నుండి ఏ టూర్ నాగారం వరకు రోడ్లు దుర్భరంగా తయార య్యాయని వీటి మరమత్తుకు రాష్ట్ర ప్రభుత్వ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండి దావూద్, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, జిల్లా నాయకులు రత్నం ప్రవీణ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అమరవీరుల స్ఫూర్తి నింపిన ఫిఫ్త్ బెటాలియన్

డ్రగ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన





**గోవిందరావుపేట ప్రభాతవార్త**,గురువారం చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థులు, స్టాఫ్ ప్రిన్సిపాల్ ఫిఫ్త్ బెటాలియన్ పోలీసుల బెటా లియన్ ప్రాంగణంలో, ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో హాజరై విద్యార్థులు అందరూ ప్రదర్శనకు పెట్టిన వెపన్స్ని తుపా కులను ఆయుధాలు అన్నింటినీ వీక్షించి,వాటిని స్పృశించి ఒక మంచి స్ఫూర్తిని పొంది తాము కూడా దేశం కోసం సేవ చేసే ఒక ఆర్మీ జవాన్ లాగా ఒక పోలీసు లాగా ఒక ఐపీఎస్ ఆఫీసర్ లాగా పోలీస్ యూనిఫామ్ ధరించి, దేశానికి సేవలు అందించాలని విధంగా స్ఫూర్తి నింపుకొని చాలా సంతోషంగా బెటాలి అంతా తిరిగి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఫిఫ్త్ బెటాలియన్ కమాండర్ సుబ్రహ్మణ్యం, అడిషనల్ కమాండర్ సీతారాం, అసిస్టెంట్ కమాండర్ వేణుగోపాల్ రెడ్డి, ఇతర అధికారులు పోలీసు కానిస్టేబుళ్లు ఈ కార్యక్రమము సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణ పై పోలీసుల మరియు విద్యార్థుల పాత్ర అనే అంశంపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ కూడా విద్యార్థులకు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓపెన్ హౌస్ లో ఏర్పాటు చేసిన ఆయుధాలను ఆయుధాలు ఉపయోగించే తీరును ఆయుధాలు ఏ కాలం నాటివి దాంట్లో ఏ విధమైన మార్పులు జరిగాయి. కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్డి.ఆర్. ఎఫ్.స్టేట్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్ వాళ్ళు చేసే కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించడం ద్వారా,విద్యార్థులు చాలా ఆనందంతో వాటిని శ్రద్ధగా నేర్చుకున్నారు. చివరిగా మొత్తం విద్యార్థులు అందరూ తన భవిష్యత్ తరాల్లో తాము ఏది సాధించాలన్న దేశం కోసం సాధించాలని విధంగా స్ఫూర్తి పొంది తిరిగి పాఠశాలకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చల్వాయి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గండు కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బెటాలియన్ అధికారులు అందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ, ఇటీవలనే మా స్కూల్లో ఒక ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అమ్మాయి ఏ విధంగానైనా, నేను ఒక ఇన్స్పెక్టర్ను అవుతానని పోలీస్ అధికారిని అవుతానని ఏర్పరచుకున్న లక్ష్యం గురించి కూడా ప్రస్తావించి విద్యార్థులు అందరి తరపున ధన్యవాదాలు తెలిపి పోలీసు అమరవీరుల దినోత్సవ వారోత్సవాల కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహాసభను జయప్రదం చేయండి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;

ఈనెల 26న జరిగే ఏఐటీయూసీ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య కోరారు ఈరోజు వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్యనాయకుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేఖ విధానాలపై పోరాట రూప కల్పన చేయడానికి గాను ఈ నెల 26 వ, తేదీన వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఏఐటీయూసీ మండల మహాసభకు అందరూ హాజరు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కావెంజర్లు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్స్, నీరడీలు, ఆశ, అంగన్వాడీ, రెండవ ఏ,యన్, యం, లు తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు,, ఈ సమావేశంలో కొక్కుల రాజేందర్, గాలి సమ్మయ్య, జనగాం శోభ, తోట సంపత్,సంగు పోషమ్మ, నార్లగిరి సరిత, జనగాం లావణ్య, తదితరులు పాల్గొన్నారు



# ఏటూరునాగారం వార్త

## మంత్రి హామీతో హాస్టల్ వర్కర్ల సమ్మె విరమణ

ప్రభాత వార్త ఏటూరు నాగారం అక్టోబర్ 23:



తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేదాలు చెల్లిస్తామని గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి దావూద్, రత్నం రాజేందర్ ప్రకటించారు. హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో గురువారం గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో సిఐటియు మరియు రాష్ట్ర జేఏసీ నాయకులతో నాయకులతో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నంబరు 64ను అమలు చేయకుండా నిలిపివేస్తామని పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు వెంటనే చెల్లిస్తామని ఇప్పటివరకు తగ్గించి ఇచ్చిన వేతనాలను వెంటనే మళ్ళీ వర్కర్ల అకౌంట్లోకి క్రెడిట్ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా టైం స్కేలు విషయం కూడా పరిశీలిస్తామని మూడు నెలల సమయం ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించిన జేఏసీ నాయకులు మరియు హాస్టల్ వర్కర్లు మంత్రిగారి హామీ మేరకు సమ్మె తాత్కాలికంగా విరమిస్తామని తెలియజేయడం జరిగింది. గిరిజన శాఖ మంత్రి హామీ ప్రకారం వేతనాలు తగ్గకుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ హామీ పైన నిలబడకపోతే తిరిగి సమ్మె చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా చనిపోయిన వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులను కూడా వెంటనే జీతాలు చెల్లించాలని ఇటీవల కొత్తగా పెట్టుకున్న కార్మికులకు కూడా జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు సమ్మె విరమిస్తున్నట్లు తాము విధుల్లో చేరుతున్నట్లు స్థానిక ఐటిడి ప్రాజెక్ట్ అధికారిని చిత్రా మిశ్రా ఐఎఎస్ కు డిడి జనార్దన్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు జయలక్ష్మి ,భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి ,సంతోష, కమల, రాజు, జయమ్మ, నందన్, మాణిక్యం, సారక్క, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 23:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ఐక్యుఏసి మరియు ఈ డి సి విభాగాల ఆధ్వర్యంలో గురువారం ఖ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమం భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారి సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మాట్లాడుతూ ఉత్సాహంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సంస్థ చేపడుతున్న వివిధ శిక్షణ కోసమై దరఖాస్తులు చేసుకొని శిక్షణ పొంది స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథి శ్రీ తవుడు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ స్వయం ఉపాధి విషయాల పైఅవగాహన కల్పించారు. బ్యాంకింగ్ రంగంలో సైబర్ క్రైమ్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆర్డినేటర్ డాక్టర్ డి నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా , సంపత్, జీవవేణి భాస్కర్,రమేష్,భావన, భారతి, శేఖర్, శ్రీధర్, శ్రీకాంత్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్ వన్ సైడ్ గా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాకు దిశా నిర్దేశం.**

*రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 23*



రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు దిశా నిర్దేశం చేసిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి.నేడు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో పాల్గొన్ని రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు,దిశా నిర్దేశం చేసిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి.సమావేశానికి విచ్చేసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి కీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు శాలువాలతో సత్కరించీ ఘన స్వాగతం పలికారు.ఝాన్సీ రెడ్డి ప్రభుత్వ పథకాల పై ప్రజల్లో వస్తున్న స్పందన మరియు పార్టీ బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అనుసరించవలసిన వ్యూహాల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాలను ప్రజల్లో వివరించి,రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష ్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డీ అన్నారు, సోషల్ మీడియా మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలు ఎండగట్టాలని, ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు ,ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభ్నుత్వ నిజమైన లబ్దిదారులకే పథకాలు అందిస్తుందని, ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దే అని ధీమా వ్యక్తం చేశారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రాయపర్తి టౌన్ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, మండల కోఆర్డినేటర్ మండల కో ఆర్డినేటర్ కోఆర్డినేటర్ గుగులోత్ వెంకన్న మరియు అన్ని గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## అలుపు ఎరగని ఎమ్మెల్యే

**నియోజకవర్గ అభివృద్ధి పథంలో రాష్ట్రంలో నే ముందుకు నడిపిస్తున్న యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

*రాయపర్తి ప్రభాత వార్త అక్టోబర్*



23పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి ంచేందుకు నియోజకవర్గ పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి.బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే గారి నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని రహదారి నిర్మాణాలు, సౌకర్యాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థలు మరియు పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విపులంగా చర్చించారు.ఎమ్మెల్యే గారు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలి. ఏ పనీ అర్ధాంతరంగా ఉండకూడదు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి అని ఆదేశించారు.ఈ సందర్భంగా పలు మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి, అవసరమైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మతులు, బావుల పునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ నిని, దీని, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు నియోజకవర్గ అభివృద్ధి పట్ల చూపుతున్న చొరవ, ప్రతి ప్రాజెక్టును దగ్గరుండి పర్యవేక్షి స్తున్న తీరు అధికారులను, ప్రజలను ఆకట్టుకుంటోంది.

# మడికొండ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

*అక్టోబర్ 23 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*



పోలీస్ అమర వీరుల జ్ఞాపకార్థం వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న కాజిపేట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న తొమ్మిది పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులందరు ఏసిపి కాజిపేట్, పి. ప్రశాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో మడికొండ నందలి శ్రీ రాజరాజేశ్వర గార్డెన్స్ నందు అమర వీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథులుగా వరంగల్ పోలీస్ కమీషనర్ ,సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్,ఈస్ట్ జోన్ డీసీపీ,అంకిత్, పిఎస్, పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరాన్ని,సిపి ప్రారంభిస్తూ ముందుగా ఈ నెల 17 వ తారీఖునాడు నిజామాబాదు లో ఒక నేరస్థుడి చేతిలో హత్యకు గురి కాబడిన నిజామాబాదు,సిసిఎస్,కానిస్టేబుల్ ప్రమోద్ కి నివాళులు అర్పించిన పిదప జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ను ప్రారభించారు. ఈ సందర్భంగా సిపి,మాట్లాడుతూ అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా రక్త దానం చేయడం కోసం వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపి రక్త దానం యొక్క ఆవశ్యకతను కూడా తెలపడం జరిగింది. ఈస్ట్ జోన్ డిసిపి,మాట్లాడుతూ రక్త దానం చేయడం ప్రతి ఒక్కరు భాద్యతగా భావించాలని సూచించారు. కాజిపేట్,ఏసిపి, ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ 1962 లో జరిగిన ఇండో చైనా యుద్ధంలో చనిపోయిన మన పోలీస్ వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అమర వీరుల సంస్మరణ దినోత్సవం ఏర్పాటు చేయడమైనదని తెలిపాడు. ఈ కార్యక్రమం లో కాజిపేట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న 9 పోలీస్ స్టేషన్ల నుండి 345 యువకులు హాజరై రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం లో కాజిపేట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు అయినా మడికొండ ఇన్స్పెక్టర్,పి. కిషన్, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్,శ్రీధర్ రావు ,కాజిపేట్ ఇన్స్పెక్టర్, సుధాకర్ రెడ్డి,హాసన్ పర్తి,చేరాలు, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్,రమేష్, కమలాపూర్ ఇన్స్పెక్టర్, హరికృష్ణ,సిబ్బంది,రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ ఇవి.శ్రీనివాస్ ,ఎం.జీ.ఎం మెడికల్ ఆఫీసర్ రాంబాబు,అధిక సం ఖ్యలో యువకులుపాల్గొన్నారు.

## రక్త దానం ప్రాణదానంతో సమానం,ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

*అక్టోబర్ 23 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*

పోలీస్ అమర వీరుల జ్ఞాపకార్థం మడికొండ పోలీస్ ,ఆధ్వర్యంలో మడికొండ నందలి శ్రీ రాజరాజేశ్వర గార్డెన్స్ నందు అమర వీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.పోలీసులు తరచుగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తారు, ముఖ్యంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంవారోత్సవాలను పురస్కరించుకుని. ఈ శిబిరాలలో పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానికులు కూడా పాల్గొని రక్తాన్ని దానం చేస్తారు. ఈ రక్తదానం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రులకు అత్యవసర సమయాల్లో అందిస్తారుఅత్యవసర పరిస్థితుల్లో రక్తంఅవసరమైన వారిని ఆదుకోవడం కోసం ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తారు. పోలీసుల మానవత్వపు చర్యలను, ముఖ్యంగా అరుదైన రక్త గ్రూపులను దానం చేసి ప్రాణాలను కాపాడిన సందర్భాల్లో ప్రశంసలు పొందుతున్నారు.ఈ రక్తదాన లో మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, జి.జయరాజు,37వ సారి రక్త దానం ఇచ్చారు. టేకులగూడెం గ్రామానికి చెందిన మాతంగి.సురేష్ ఆటో డ్రైవర్,తో పాటు పదిమందియువకులు,హాజరై రక్త దానం చేశారు.కాజీపేటకు చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు,క్రాంతి భరత్ రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో కాజిపేట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు అయినా మడికొండ ఇన్స్పెక్టర్,పి.కిషన్, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్,శ్రీధర్ రావు ,కాజిపేట్ ఇన్స్పెక్టర్, సుధాకర్ రెడ్డి,హాసన్ పర్తి,చేరాలు, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్,రమేష్, కమలాపూర్ ఇన్స్పెక్టర్, హరికృష్ణ,సిబ్బంది,రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ఇవి.శ్రీనివాస్ ,ఎం.జీ.ఎం మెడికల్ ఆఫీసర్ రాంబాబు, అధిసంఖ్యలో యువకులుపాల్గొన్నారు.






## సేవ దృక్పధంతో బాధిత కుటుంబనికి అండగా ఫౌండేషన్ చైర్మన్

*రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్*



23వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరీ తండా గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్ అనారోగ్యంతో హన్మకొండ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి ళీళీళీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన. ళీళీళీ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ, మండల పార్టీ ముఖ్య నాయకులు, లేతకుల రంగా రెడ్డి, ళీళీళీ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా జన్మదిన వేడుకలు

*ఐనవోలు, ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్సీ కొండా ముర ళీధర్ రావు జన్మదిన వేడుక లను కాంగ్రెస్ జిల్లా నాయకులు పోలేపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. గురువారం కొండా జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పున్నేలు గ్రామ శివారులో గల కనుకదుర్గ వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఆన మాట్లాడారు.ప్రజల సమ స్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ వారి కష్ట సుఖాలను పాల్పంచుకుంటూ ప్రజా మన్నలను చిరుగొన్న నా యకుడు కొండా మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతో షాలతో,ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు సేవ చేసేలా ఆ భగవంతుడి ఆశీస్సులు వారిపై ఉండాలని కోరారు.ఈ కార్య క్రమంలో వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు నకరకంటి మో హన్ గౌడ్,బరిగెల శివ తదిత రులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ చింతకాని గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ శాఖ అధ్యక్షునిగా దీకొండ దేవేందర్**

*కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

కాటారం మండలం చింతకాని గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చింతకాని యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. అధ్యక్షునిగా దీకొండ దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా పల్నాటి కార్తీక్, ఉపాధ్యక్షునిగా అంబటి హరినాథ్ రెడ్డి, ఆత్మకూరు తిరుపతి, కార్యదర్శిగా మేడిపల్లి విశ్వాస్, కోశాధికారి అంబటి సాయి కుమార్, అధికార ప్రతినిధిగా ఆత్మకూరి చంటి, ప్రచార కమిటీ కన్వీనర్గా తోట సాయి కుమార్ నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

## విద్యార్థుల సమక్షంలో కొండా మురళి జన్మదిన వేడుకలు

వరంగల్ సిటి అక్టోబర్23 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం 20వ డివిజన్ లోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బత్తుల వినోద్




యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, సిటీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి గౌడ్, తోట హరీష్, గిరి పుష్ప, వరంగల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి ౹్ర, పలు డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని విద్యార్థుల తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థుల కు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు కొండా మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కొండా అభిమానులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాల పునః ప్రతిష్టాపన కు ముందడుగు

**తన సొంత ఖర్చులతో శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్**

వరంగల్ సిటి అక్టోబర్23 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే విగ్రహాల పునః ప్రతిష్టాపన కు వరంగల్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముందడుగు వేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ లో మూడు రోజుల క్రితం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. పూలే విగ్రహాన్ని ద్వంసం చేసిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే నరేందర్ తెలుసుకుని సందర్శించారు. ఈ సంధర్బంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను పునఃప్రతిష్టించేందుకు తన సొంత ఖర్చులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు గురువారం గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ శంకుస్థాపన తో ముందడుగు వేశారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూసమాజ సంస్కరణకు మార్గదర్శకులైన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమానత్వం, విద్యా ప్రగతికి కృషి చేస్తాం అని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నరేందర్ పూలే విగ్రహాల నిర్మాణానికి చేస్తున్న కృషి కి హర్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తూర్పులో అభిమానం కొండంతా

**తూర్పులో పోటా పోటీగా కొండ జన్మదిన వేడుకలు**

**సామాజిక కార్యక్రమాల్లో కొండ అభిమానులు**

**ఆలయాల్లో పూజలు మసీదుల్లో నమాజ్ లు చర్చిలో ప్రార్థనలు**

**జన్మదినం సందర్బంగా అన్ని వర్గాల దీవెనలు అందుకున్న కొండా**

వరంగల్ సిటీ అక్టోబర్ 23 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ కొండ మురలీధర్





రావు జన్మదినం సంధర్బంగా ప్రతీ డివిజన్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు మసీదుల్లో నమాజ్ లు చర్చిలో ప్రార్ధనలు నిర్వహించారు. వర్గాలు వేరైనా వర్గాపోరు వేరైనా అయన జన్మదినం సందర్బంగా ఏకతాటిపైకి వచ్చి సంభరాలు చేసుకున్నారు. పేదలకు బట్టలు, స్వచ్ఛంద సంస్థల్లో పండ్లు, ఆశ్రమాల్లో అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. పేదల పక్షాన ఉండే కొండా దంపతులకు జన్మదినం సందర్బంగా అభిమానులు కార్యకర్తలు అక్కన నిల్చున్నారు. ప్రజల్లో కొండా దంపతులకు ఉన్న అభిమానం ఈ వేడుకలతో మరో మారు రుజువు చేశారు.

## నిర్మాన్ ఆర్గనైజేషన్‌తో ఆర్ట్స్ కాలేజీ ఎంఓయు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్‌తో సహా అనేక కంపెనీలతో డైరెక్ట్‌గా టైయాప్ కలిగి ఉన్న నిర్మాన్ ఆర్గనైజేషన్తో గురువారం మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ రెండు సంవత్సరాలకు గాను చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ ఎంఓయుతో ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ మైక్రోసాఫ్ట్‌తో పాటు ఇంకా అనేక కంపెనీలతో డైరెక్ట్‌గా ట్రైనింగ్ పొందడం



కాకుండా రిక్రూట్మెంట్ అయ్యే అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో నిర్మాన్ ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ నరేష్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. జితేందర్, సభ్యులు అజ్మీర రాజేష్, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ బిక్షపతి పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కని కలిసిన ప్రొఫెసర్ గాదె దయాకర్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :

ప్రగతి భవన్ యందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ అపీలేట్ అథారిటీ మెంబర్ కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గాదె దయాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఆచార్య దయాకర్‌లు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ చర్యలపై సవివరంగా చర్చించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు వివరించారు.






## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడచ్చు

**వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం అక్టోబర్ 23 ప్రభాతవా

రక్తదానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత,



వ్యాపారస్తులకు సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సి న బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యు డు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ప్రాంత వారసత్వాన్ని కాపాడుకోవడం మన బాధ్యత

**పురావస్తు ప్రదర్శనశాల ను మరింత అభివృద్ధి పరుస్తా**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ సిటి అక్టోబర్23 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన, ప్రదర్శనశాలను మరింత అభివృద్ధి పరిచి వరంగల్ కాకతీయుల కళా సంపద ను కీర్తించే విధంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వెనుకాల ఉన్న పురావస్తు ప్రదర్శన, పరిశోధనశాలను సందర్శించారు. అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు, శిల్పకళా సంపదను ఎంపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎంపీ అన్నారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణా పనుల గురించి ఎంపీ ఆరా తీశారు. పురాతన శిల్పకళ, కాకతీయ శిలాశాసనాలు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని, వీటి సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేసి మరింత అభివృద్ధి పరుస్తామని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. అనంతరం జిల్లా పురావస్తు అధికారులు ఎంపీకి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు, శాసనాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జీ+1 తరహాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలంఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని,పట్టణ ప్రాంతాల్లో చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ+1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రౌండ్‌ఫ్లోర్‌లో 400చ.అ నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందని, కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని, కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు.ఇప్పటివరకు 5793ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, అందులో 4950 గ్రౌండింగ్ అయ్యాయని, 2322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్, 25 గృహాలు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తయ్యాయన్నారు.జనగామ పట్టణంకి సంబంధించి 318 ఇల్లు మంజూరు కాగా, 259 గ్రౌండింగ్ అయ్యాయని, ఇద్దరు లబ్ధిదారులు, అలాగే స్టేషన్ ఘనపూర్‌లో ముగ్గురు లబ్ధిదారులు జీ +1 నిర్మాణంకు దరఖాస్తు చేసుకున్నారన్నారు.ఇప్పటివరకు 77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.



# ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ..

బచ్చన్నపేట, అక్టోబరు 23 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. 2024 ఆగస్టు 2025 వరకు రూ.5కోట్లతో జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్‌డీవో



చంద్రశేఖర్ సామాజిక తనిఖీ వేదికలో పలుఅంశాలపై మాట్లాడారు. సభ్యులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివి వినిపించారు. పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు. పలు గ్రామాల్లో అన్ని రిజిష్టర్‌లను మెయింటన్ చేయడం లేదని తెలిపారు. అనంతరం డీఆర్‌డీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ తనిఖీల్లో పనులు జరిగిన చోట ఫీల్డ్ అసిస్టెంట్లు మొబైల్ ఆన్లైన్ చేయడం పై కొందరూ 85శాతం వరకు పనిచేస్తే మరి కొన్ని గ్రామాల్లో కొందరు 10శాతం పనులను మాత్రమే ఆన్లైన్ చేశారన్నారు. నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులకు, సీసీలు ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. రికార్డుల పరంగా రూ.2లక్షల 78,651 పెనాల్టీ రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అంబికా సోనీ, ఎంపీడీవో మమతా బాయ్, ఎంపీవో మల్లికార్జున్, డీపీసీ సంధ్యా ప్రణయ్, క్యూసి శాఖ రాజవర్దన్, ఎస్ఆర్పి నరేందర్, ఈసీ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో కృష్ణ , కార్యదర్శిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి దేవాలయం బాటకు భూమిదానంచేసిన భూదాత

కొడకండ్ల, అక్టోబరు 23 ప్రభాతవార్త : కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామంలో గత 30ఏళ్ల క్రితం స్వయంగా వెలసిన శివుడి కి గ్రామస్తులు దేవాలయం నిర్మాణం చేస్తున్న సంధర్భంలో అక్కడ చేపట్టే దేవాలయానికి రహదారిలేనందున దేవాలయానికి పక్కన రైతు మేటీ రాములు రహదారికి భూమిదానం చేశారు. మేటి రాములు ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటుండగా గ్రామ ప్రముఖులు రైతు కుటుంబ సభ్యులతో మాట్లాడి రామలిగేశ్వర స్వామిగుడి బాటకు గాను మీ స్వంత పట్టాభూమిలో ఇస్తే గ్రామభక్తులకు, వేరే ప్రాంతంలో నుండి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందనీ వివరించడంతో మేటిరాములు కుటుంబ సభ్యులు సంతోషంగా బాట ఇచ్చేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూదాత మేటి రాములు మాట్లాడుతూ దేవాలయం నిర్మాణంలో గ్రామస్తులతో పాటు మాకుటుంబం కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచు రాజిరెడ్డి, ఎడెల్లి సోమశేఖర్, ఎడెల్లి మహేందర్, బొమ్మరబోయిన మహేందర్, ఎడెల్లి రణధీర్, తాడోజు వెంకటాచారి, తాడోజు సోమ్మయ్యచారి, కారుపోతుల రణధీర్ గౌడ్, పూజారి క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, అక్టోబరు 23 ప్రభాతవార్త : జనగామ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలతోపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రొఫెసర్స్-04పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్స్-12పోస్టులు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్-13పోస్టులు కాంట్రాక్ట్ బేసిస్, సీనియర్ రెసిడెంట్ -23పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నవంబరు 05, 2025 నాడు చంపక్‌హిల్స్ మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) కార్యాలయంలోని 2వ అంతస్తులో ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు దరఖాస్తులను స్వీకరించబడునని తెలిపారు. అలాగే 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు వాక్ ఇ ఇంటర్వ్యూ నిర్వహించబడునని తెలిపారు. ఆయా కేటగిరిలకు సంబంధించిన దరఖాస్తులు డౌన్ లోడ్ చేసుకుని అర్హత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరు కాగలరని ప్రకటన ద్వారా కోరారు.

# ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీలో రూ.2.78లక్షలు రికవరీ

బచ్చన్నపేట, అక్టోబరు 23 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలంలో 2024-2025 ఆర్థిక ఏడాదిలో పనులకు గాను రూ.5కోట్లు కూలీల వేతనాలు చెల్లింపులు జరిగాయి. ఈ పనులపై గురువారం జరిగిన సామాజిక తనిఖీ గ్రామసభలో ఉన్నతాధికారులు చేసిన బహిరంగ విచారణలో రూ.2,78,651 రికవరీకి ఆదేశాలు జారీచేశారు. ఆడిట్ అధికారులు ఉపాధి పనుల నివేదికలు సభకు వివరించారు. బచ్చన్నపేట మండలంలోని రెండు పంచాయతీలలో నాటిన మొక్కలు ఎండిపోవడం, మాస్టర్లో తప్పిదాలు ఉండడం, హౌసింగ్ బిల్లులు చెల్లింపులు సరిగా లేకపోవడం, క్యాలిక్యులేషన్ తప్పిదాలపై రూ 2,78,651 రికవరీ అధికారులు విధించారు.

-గ్రామాల వారి అధికారుల రికవరీ వివరాలు..:

ఆలింపూర్ గ్రామంలో టెక్నికల్ టెక్నికల్ అసిస్టెంట్ రూ.3500, పంచాయతీ సెక్రెటరీ రూ.318, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.318 మొత్తం రూ.4,136, ఇటుకాలపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.7200, మొత్తం రూ.7200. కట్కూరు గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.300, కోఆర్డినేటర్ రూ.840, మొత్తం రూ.1140. కేశిరెడ్డిపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.300, పంచాయతి సెక్రటరీ రూ.5,275, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.5,276 మొత్తం రూ.10,851. కొడవటూరు గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.10,049, పంచాయత్ సెక్రెటరీ రూ.650 ఫీల్డ్ అసిస్టెంట్ రూ.250 మొత్తం రూ.10,949. కొన్నె గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.17000, కోఆర్డినేటర్ రూ.728 ఇతరులు రూ.500, మొత్తం రూ.18,228. గంగాపురం గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.7,912, పంచాయతి సెక్రటరీ రూ.27,669, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.27,69 మొత్తం రూ.63,250, చిన్నరాంచెర్ల గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.1250, పంచాయతీ సెక్రెటరీ రూ.1,684, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1,683 ఇతరులు రూ.1200 మొత్తం రూ.5817. తమ్మడపల్లి ఏపీవో రూ.300, టెక్నికల్ అసిస్టెంట్ రూ.35,751, కోఆర్డినేటర్ రూ.1300, పంచాయతీ కార్యదర్శి రూ5,372, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.5,371, ఇతరులు రూ.1180, మొత్తం రూ.49,274. దబ్బగుంటపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.4,200, పంచాయతీ కార్యదర్శి రూ.107, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.107, మొత్తం రూ.4,414. నక్కవానిగూడెం గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.2,350, పంచాయతి కార్యదర్శి రూ.185, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.185, మొత్తం రూ.2,720, నాగిరెడ్డిపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.2,800 మొత్తం రూ.2,800.




నారాయణపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రూ.394, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.394, మొత్తం రూ.788, పడమటి కేశవాపూర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.1000, పంచాయతీ కార్యదర్శి రూ.3,107, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.2,108, మొత్తం రూ.6215, పోచన్నపేట గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.5,961, పంచాయతీ కార్యదర్శి రూ.6,540, ఇతరులు రూ.5,853, మొత్తం రూ.18,354. బచ్చన్నపేట గ్రామంలో పంచాయతి కార్యదర్శి రూ.631 ,ఫీల్డ్ అసిస్టెంట్ రూ.630, మొత్తం రూ.1261, బండనాగారం గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.4,942 ,కోఆర్డినేటర్ రూ.2,291, మొత్తం రూ.7,223, బసిరెడ్డిపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.300 ఇతరులు రూ.4,683 మొత్తం రూ.4983. బోనకొల్లూరు గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.624, పంచాయతీ కార్యదర్శి రూ. 1,229, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1,229, మొత్తం రూ.3,082, మనసాన్‌పల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.5,400, పంచాయతీ కార్యదర్శి రూ.426 ఫీల్డ్ అసిస్టెంట్ రూ.426 మొత్తం రూ.6,252. రామచంద్రపూర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.15,122, పంచాయతి కార్యదర్శి రూ.1,441, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1,441 మొత్తం రూ. 18,004, లక్ష్మాపూర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.2,600, పంచాయతీ కార్యదర్శి రూ.1,500, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1000 మొత్తం రూ.5,600. లింగంపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.3,800 పంచాయతీ కార్యదర్శి రూ.596, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.96, మొత్తం రూ.4,492, సాల్వాపూర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ. 9,100 మొత్తం రూ.9100, వీఎస్ఆర్ నగర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.1500, పంచాయతీ కార్యదర్శి రూ.3,799, మొత్తం రూ.5,299 కాగా, మండల మొత్తం రూ 2,78,651 రికవరీకి ఉన్నతాధికారులు ఆదేశించారు.

# స్థానిక హమాలీలను పనుల్లో వినియోగించుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

స్థానిక హమాలీలను సిమెంట్ కంపెనీ డీలర్లు హమాలీ పనుల్లో వినియోగించుకోవాలని ఆర్డీవోకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఏసిసి, అంబుజా, సంరక్ష సిమెంట్ కంపెనీల డీలర్ సాగర్. ప్రస్తుతం పనిచేయుచున్న హమాలీ కార్మికులను తొలగించి బీహార్ కార్మికుల ద్వారా హమాలీ పనులు చేయించుకోవాలనే ఆలోచనను విరమించుకోవాలి,నర్సంపేట డివిజన్ ఏసిసి, అంబుజా, సంరక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్ధన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుచున్నది. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్‌ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వటం జరిగినది. సాగర్ డీలర్ షిప్



తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగిందని, తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై మాకు హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బోర్ర ఆనంద్, ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్దన్, ఇప్ప బాబు, కుమారస్వామి, నరిసింగం, యాకయ్య, మల్లేష్, నరసయ్య, గట్టయ్య, బద్దు శ్రీనివాస్, సోమయ్య, శ్రావణ్, రాజు, రాజేందర్ రణధీర్ ఐలయ్య, సదయ్య, నర్సింగం, మధు, సతీష్, రమేష్ అశోక్, వీర రవి, సుమన్, కృష్ణ, కుమార్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి

నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రైతాంగం ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న వరి పంటలకు కనీస మద్దతు ధర అమలయ్యే విధంగా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అఖిల భారత రైతు సమాఖ్య (ఏ ఐ కె ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. తక్షణమే యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వమని రైతు రాజ్యాన్ని తెస్తామని గొప్పలు చెప్తూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని యాసంగి సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అమ్మిన వెంటనే చెల్లిస్తామని చెప్పి రాష్ట్రంలో 23 లక్షల 36 వేల టన్నుల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకొని రైతులకు ఇవ్వాల్సిన 1168 కోట్ల రూపాయల



బోనసు ను నాలుగు నెలలైనా జమ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధిక వర్షాలతో యూరియా కొరతతో ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులు మొక్కజొన్న వరి పత్తి పంటలు వేసిన దిగుబడి తగ్గి పంటలు చేతికి వస్తున్న దశలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్నలు ముందుగా చేతికి అందే వరంగల్ జిల్లాలో రైతులు ఇప్పటికే నూటికి 70 శాతం మంది దళారులకు వ్యాపారులకు మద్దతు ధర కన్నా క్వింటాకు ఐదు వందల నుంచి 600 రూపాయల వరకు తక్కువకు అమ్ముకొని తీవ్రంగా దోపిడికి గురయ్యారని మొక్కజొన్నలన్నీ దళారులు కొన్న తర్వాత ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవడం ఎవరి కోసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మద్దతు ధర లభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే యాసంగి వరి ధాన్యం అమ్మిన రైతులకు తక్షణమే బోనస్ డబ్బులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు అందుకోసం ఈనెల 25న వరంగల్ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు రైతులను ఆదుకునే విధంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కౌెట్టి సదానందం, యూపీఎస్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కలకొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు మహాసభలను విజయవంతం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో పిడిఎస్యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముక రవి అన్నారు. గురువారం భద్రకాళి ఒకేషనల్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా ఆసుపత్రిలో అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన



కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నామని తెలిపారు. రాష్ట్ర నాలుగవ మహాసభలు వనపర్తి జిల్లా కేంద్రంలో28 .29.30. తేదీలలో కార్యక్రమం నిర్వహించుకో బోతున్నదన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రినికేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గురుకులాలలో విష ఆహారం విద్యార్థులు మరణాలపాలవుతున్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్నమైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షి ంచడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి, పాలకులు గాని లేరన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, రాష్ట్ర నాలుగవ మహాసభ జిల్లా విద్యార్థులు అదేవిధంగా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్, ప్రశాంత్, రాకేష్, రమేష్, గణేష్, సందీప్, రజిత, రాధిక, రాజా తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఘనంగా మోల్ దినోత్సవం

నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ బద్రు భూక్య సమన్వయకర్తలుగా మోల్ దినోత్సవం(మోల్ డే) నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మోల్ యొక్క ప్రాముఖ్యత, అవగాడ్రో సంఖ్య యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ నిత్య జీవితం లో వాటి యొక్క ప్రాముఖ్యతను ,ఉపయోగాలను తెలుసుకోవాలని కోరారు. అధ్యాపకులతో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్,డాక్టర్ ఎమ్. రాంబాబు ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ,నిజాముద్దీన్, సతీష్, దేవేందర్, రాకేష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులలో క్షేమంగా గమ్యం చేరండి

నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి క్షేమంగా గమ్యం చేరండి అని నర్సంపేట డిపో మేనేజర్ కే. ప్రసూనలక్ష్మీ ్మ అన్నారు.గురువారం నర్సంపేట బస్టాండ్ లో ప్రతి బస్సు లోని కండక్టర్, డ్రైవర్ ప్రయాణికులకు స్వాగతం పలుకుతూ ధన్యవాదాలు తెలుపుతూ పరిచయం చేసుకుంటూ వారి విధులు నిర్వహిస్తున్నారని డిపో మేనేజర్ తెలిపారు. బస్సులో ప్రయాణికులందరు బస్సు ఎక్కిన తర్వాత కండక్టర్, డ్రైవర్ ప్రయాణి కుల ముందుకు వెళ్లి నమస్కార



ములు నా పేరు సోమ మాధవ్, నేను ఈ బస్సు కండక్టర్ను, టీజీ ఎస్ఆర్టీసీ నర్సంపేట డిపో. మా డ్రైవర్ పేరు వేణు ఈ బస్సు నర్సంపేట నుంచి హన్మకొండ కి వెళ్తుంది. ఈ బస్సు వెళ్లడానికి దాదాపు గంట పది నిమిషాలు పడుతుంది. మిమ్మల్ని మీ గమ్యస్థానాలకు చేరవలసిన బాధ్యత మాది. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షి తం, సుఖవంతం, శుభ్రప్రదమని అన్నారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినందుకు ధన్యవాద ములు అని తెలిపారు.

## వ్యవసాయ యంత్రాల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

పంటల సాగులో ఉపయోగించే వ్యవసాయ యంత్రాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయాధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు చెన్నారావుపేటలోని కార్యాలయంలో గురువారం వివరాలు వెల్లడిస్తూ బ్యాటరీస్ప్రేయర్స్ 129పవర్ స్ప్రేయర్ 27,ట్రాక్టర్ పని ముట్లు, బ్రష్ కటర్స్ 02 పవర్ వీడర్లు 01, స్ట్రా బేలర్ 01,పవర్ టిల్లర్ 01 పనిముట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం, ఇతరులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. కావాల్సిన రైతులు సంబంధిత పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, ఫోటోతో ఈ నెల 30లోపు సంబంధిత ఏఈవోలకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. అలాగే యాసంగిలో మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు ఏఈవోలకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ

ఖానాపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన వ్యాధి నిరోధక టీకాలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్ ప్రోగ్రాం, మలేరియా డెంగ్యూ సీజనల్ వ్యాధుల గురించి గర్భిణీ స్త్రీల నమోదు, గర్భిణీ స్త్రీల పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, బాలింతల పరీక్షలు, ఆరోగ్యం మహిళ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకుని తగు



సూచనలు చేశారు. తదనంతరం వ్యాధి నిరోధక టీకాల వ్యాక్సిన్, మం దులను తనిఖీ చేశారు. అన్ని రకాల మందులు ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ హేమలత, హెల్త్ అసిస్టెంట్‌లుభాస్కర్, మేరీ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడలను ప్రారంభించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోనికృష్ణ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా ఈ రోజు డిపార్మెంటల్ క్రికెట్ పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జియం మాట్లాడుతూ... క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి మరియు పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం. ఈ రోజు మనం క్రీడల ప్రాముఖ్యతను మనస్ఫూర్తిగా గ్రహించి, పిల్లల నుండి పెద్దల వరకు అందరం క్రీడలను భాగస్వామ్యం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలన్నారు. క్రీడలు మన దేశ ఐక్యతను, సామాజిక సాంస్కృతిక విలువలను కూడా పెంపొందిస్తాయని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్ఫూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుండు,రాజు క్రీడల గౌరవ కార్యదర్శి పి.శ్రావణ్ కుమార్, క్రికెట్ కెప్టెన్ జి.నాగేశ్వర్ రావు, సీనియర్ క్రీడకారులు చింతల ప్రసాద్, కోటకొండ దేవేందర్, చిలుమల శ్రీనివాస్, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలనీలలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో రామప్ప,1000 క్వార్టర్స్, మాధవరావు పల్లి, బీసీ కాలనీలో స్మశాన వాటికలు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడు తున్నారని, వెంటనే స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సహయ కార్యదర్శి మాట్లాడుతూ.. స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్న అంశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ ,సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గతంలోనే వివరించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అట్లాగే సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి కి స్మశాన వాటికల విషయాన్ని అధికారులకు చెప్పడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాల్లో సుమారు 20,000 మంది కార్మికుల నివాసం ఉంటున్నారని ఈ ప్రాంతానికి దహన సంస్కారాల కోసం స్మశాన వాటిక లేకపోవడం బాధాకర మన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో 500 మంది జనాభా ఉన్న గ్రామాల్లో సైతం స్మశాన వాటికలు ఉన్నాయని, 20వేల మంది నివసిస్తున్న ఈ ప్రాంతాల్లో స్మశాన వాటికలు లేక దహన సంస్కారాలకు కార్మికులు కష్టపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్, జీఎం లు స్పందించి స్మశాన వాటికలు ఏర్పాటుచేసి కార్మికుల సమస్యను పరిష్కరించాలని సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నాయకులు గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకుంట్ల ఐలయ్యను పరామర్శించన గండ్ర జ్యోతి



**భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త** భూపాలపల్లి నియోజకవర్గం లోని శాయంపేట మండలం మాందారిపేట గ్రామ వాస్తవ్యులు రేణుకుంట్ల ఐల్లయ్య ను గురువారం టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరా మర్శించారు. వైద్య చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని గండ్ర జ్యోతి పరామర్శించి, ధైర్యం చెప్పారు.వారి వెంట శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న బీసీ ధర్నాలో బీసీ లందరూ పాల్గొనాలి

బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్



**భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త** బీసీల రిజర్వేషన్ కోసం 24నా జరగనున్న ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఆజాద్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్ ప్రైవేట్ వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అక్టోబర్ 24 వ తేదీన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, విశారదన్ మహరాజ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీ సంఘాలు, కుల సంఘాలు బీసీ కులస్తులు గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత 75 సంవత్సరాలుగా బీసీ ప్రజానీకం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎందుకు నష్టపోతున్నాం ఎలా నష్టపోతున్నాం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి తెలుసుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటివరకు నష్టపోయింది చాలు ఇకనుంచి అయిన వారి పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణ, రమేష్, బిక్షపతి, సలీం ,లక్ష్మణ్ కుమార్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఫలితాలు సాధించాలి

భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



సింగరేణి పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎడ్యుకేషన్ కార్యదర్శి వెంకటాచారి అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో విద్యా ప్రమాణాలు సదుపాయాలు తదితర అంశాలపై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి సింగరేణి పాఠశాలకు నూతన భవన ఏర్పాటు విషయం సమస్త పరిశీలిస్తుందని, సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ విధానంను త్వరలో అమలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి హెడ్మాస్టర్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు. అనంతరం సింగరేణి జిఎం కార్యాలయంలో వెంకటాచారిని ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు.

## కొత్తపేటలో లో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

చిట్యాల, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామంలో బి ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి, నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలను ఇచ్చి విస్మరించిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏడుకొండ రాజేందర్, నాయకులు దొడ్డే శంకర్, రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరునాహరి, వెంకటేశ్వర్లు, శంకర్, వీరారెడ్డి, నల్ల దేవేందర్ రెడ్డి, తీగల రాజు, నరేష్, సంతోష్, ఓదేలు, నాగార్జున, రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.





చిట్యాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మండలంలోని ముచినిపర్తి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మంజూరైన 45 గృహాలకు 25 గృహాలు గ్రౌండ్ అయ్యాయని గృహ నిర్మాణ శాఖ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మిగతా వాటిని సైతం త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు దశలవారీగా వచ్చే నిధులను స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. గృహాలు పూర్తి అయిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట, డిఆర్డిఓ పురుషోత్తం, తహసిల్దార్ ఇమామ్ భాషా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీ ఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు ఉన్నారు.

## కీచక టీచర్ కు దేహశుద్ధి

బజరంగ్ దళ్, పేరెంట్స్ కీచక టీచర్ పై దాడి

స్థానిక పోలీసులకు ఫిర్యాదు

నేడు పాఠశాల ముట్టడికి పిలుపు

**భూపాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త** పాఠశాల విద్యార్థినులకు అసభ్య పదజాలంతో పోస్టులు పెడుతున్నారని ఆరోపణల మేరకు భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల లో పనిచేస్తున్న పి ఈ టి బానోతు మోహన్ పై బజరంగదళ్, పేరెంట్స్ బుధవారం దేహశుద్ధి చేశారు. గత కొంతకాలంగా పాఠశాలలో చదువుతున్న 7, 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులకు అసభ్యకర పోస్టులను పెట్టడంతో గుర్తించిన తల్లిదండ్రులు బజరంగ్దళ్ కార్యకర్తలను ఆశ్రయించారు. దీంతో బుధవారం పాఠశాలలో పిటి మోహన్ పై దాడి చేయడం జరిగింది. అనంతరం భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో అసభ్యంగా వివరించడం ఈ విషయంలో ఇటువంటి సమస్యలు పునరావృతం జరగకుండా శుక్రవారం పాఠశాల ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ పీ కే సాగర్ ప్రకటించారు. ఇదిలా ఉండగా అసభ్యకర పోస్టుల విషయంలో స్పందించి కాపాడిన భజరంగ్దళ్ కార్యకర్తలను ఆ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు వర్షం వ్యక్తం చేస్తూ లేఖలు విడుదల చేశారు.



# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరుచాలి



### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరుచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచడానికి హాజరుశాతాన్ని పెంచాలని సూచించారు. లిటరసీ అండ్ న్యూమరసీ నైపుణ్యాలపై దృష్టి సారించి ప్రత్యేక పఠన మెరుగుదల ప్రణాళికను అమలు చేయాలన్నారు. పది పరీక్షల్లో ఇంతకు ముందు పేలవమైన పనితీరును కనబరిచిన పాఠశాలలపై దృష్టిపెట్టి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరుచాలని, రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఈవోలు ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బోధనా పద్ధతులను, సందేహాల నివృత్తి, విద్యార్థుల హాజరుశాతం వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించి ఖచ్చితంగా అమలు చేయా లన్నారు. ప్రతి సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను సమయానుకూలంగా ప్రత్యేకమైన సందర్భాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో దక్షిణమూర్తి, ఎంఈవోలు, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్.ఎంలు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం కాదు

### -బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్



బయ్యారం,అక్టోబర్23,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించలేక అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల నిర్వహణ పట్ల చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పొలిటికల్ హైడ్రామా చేస్తుందని బిజెపి బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా బీసీ రిజర్వేషన్ల అంశంపై ఇప్పుడు తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లకు బీజెపి అడ్డుపడుతుందని అసత్య ఆరోపణలు చేస్తున్నారని బీసీలకు 42శాతం రిజర్వేషన్ విషయంలో బీజేపీ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లలో 10శాతం ముస్లింలను ఏవిధంగా చేర్చారో ఆ పార్టీ స్పష్టంగా బీసీలకు సమాధానం చెప్పాలని, బీసీల రిజర్వేషన్లలో ముస్లింలను చేర్చడం వెనుక కాంగ్రెస్ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ సమగ్ర కుటుంబ సర్వే చేస్తుందని, సర్వే ఆధారంగా అన్ని రాష్ట్రాల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ రిజర్వేషన్లు అమలుచేసి చూపిస్తుందన్నారు. జీవో నెంబర్ 9చెల్లదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో పేరుతో కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయకుండా ఈ నెల 18న బీసీ సంఘాల బంద్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ పాల్గొనడం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలు తిష్టవేస్తూ ప్రజలు నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## పత్తి కొనుగోలుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

### -జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో వచ్చే పత్తిపంటను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జెసి మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 84వేల 718 ఎకరాల్లో పత్తిపంట సాగు జరిగిందని, 6లక్షల 14వేల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు ఆరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధర 8110/-ఉందని, రైతులు తక్కువ ధరకు దళారులకు విక్రయిం చకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతు పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే సమయంలో బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డుతో లింక్ చేయాలని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు సామాగ్రి అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, సాయిచరణ్, మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జాబ్‌మేళా



మహబూబాబాద్ టౌన్,అక్టోబర్23,ప్రభాతవార్త: జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో మరీనా పెయింట్ ప్రైవేట్ లిమిటెడ్- కరీంనగర్ కంపెనీలో ఖాళీగా ఉన్న అడ్మిన్ మేనేజర్, అకౌంట్స్, టెలికాలర్, స్టోర్ ఇంచార్జ్, హెచ్.ఆర్.టీం డేటా ఎంట్రీ, లీగల్ టీమ్, ఆఫీస్ సబార్డినేట్ తదితర పోస్టులకు అర్హత కలిగిన 18-35వయసు గల స్త్రీ, పురుష అభ్య ర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించుటకు ఈ నెల 25న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు 25న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జరిగే జాబ్ మేళాకు అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటాతో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అవగాహన సదస్సు



మహబూబాబాద్ టౌన్,అక్టోబర్23,ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈవో పురుషోత్తం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ఐకెపి, పిఎసిఎస్ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యంలో తేమశాతం 17కంటే పెరుగకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పలిన్లు, రైతులకు ఇబ్బంది లేకుండా కనీస వసతులు కల్పిం చాలని సూచించారు. ఈ సదస్సులో తహశీల్దారు చంద్ర రాజేశ్వర్‌రావు, ఏవో తిరుపతిరెడ్డి, సీఐ సర్వయ్య, ఏపీఎం శంకర్, పిఎసిఎస్ సెక్రటరీ ప్రమోద్, ఆర్.ఐలు, ఏఈవోలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసుల పురోగతిపై సమీక్ష

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ క్రిమినల్ కేసుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతి అధికారి వారి పరిధిలోని కేసుల వివరాలు తెలుసుకొని దర్యాప్తు వేగవంతం చేయాలని, న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. చట్టం అమలులో కఠినంగా ఉండడమే కాకుండా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఇటీవల జిల్లాలో రైతుల కోసం నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషిచేసిన పోలీస్ అధికారులకు మెమోంటో, శాలువా కప్పి అభినందించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్‌కు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చినందుకు అభినందించారు. నేర సమీక్ష అనంతరం కోర్టు డ్యూటీలో అద్భుతంగా పనిచేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పిలు, సీఐలు, ఎస్సైలు, వివిధ యూనిట్ల ఇంచార్జ్ అధికారులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పల్లె దవాఖానాలో వైద్యసిబ్బందిని నియమించాలి



గార్ల,అక్టోబర్23,ప్రభాతవార్త: మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో పల్లె దవాఖానలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని సిపిఎం మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, నాగమణిలు డిమాండ్ చేశారు. గురువారం సీతారాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పల్లె దవాఖానాలో ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, రెగ్యులర్ ఆశా వర్కర్ లేక పోవడం, అన్ని రకాల మందులు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులకు ప్రభుత్వ వైద్యం అందడంలేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సుందరయ్య కాలనీలో అసంపూర్తిగా నిర్మించిన పనులను పూర్తిచేయాలన్నారు. పోచారం క్రాస్‌రోడ్ నుండి కొండలమ్మ ఆలయం వరకు ధ్వంసమైన బీటీరోడ్డును తొలగించి నూతన బిటిరోడ్డు నిర్మించాలని, రోడ్డుకు ఇరువైపులా వీదిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అల్లర్లు చెలరేగకుండా గ్రామంలో మద్యం, నాటుసారా అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో కొండయ్య, బాల, వీరభద్రం, నరేష్, యూసీస్, రాంబాబులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతపట్ల హర్షం



బయ్యారం,అక్టోబర్23,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవరోధంగా ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలుపడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు పగడల శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని సవరించే దస్త్రంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారన్నారు. రాష్ట్రంలో ఇద్దరు పిల్లల నిబంధనను సవరించేందుకు ప్రతిపాదనను సిద్ధం చేసి మంత్రికి సమర్పించగా ఆమోదించినట్లు తెలిపారు.

## విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి

### -కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

చిన్నగూడూరు,అక్టోబర్23,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆకస్మిక పర్యటన చేశారు. ముందుగా కెజిబివి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్‌షెడ్ సందర్శించి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయాలను మాత్రమే వాడాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. పాఠ్యాంశం లోని పలు అంశాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరునమోదు, గర్భిణి, బాలింతల సంఖ్య వంటి వివరాలను అంగన్వాడి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించే భోజనం పరిశుభ్రంగా ఉండాలని, చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్‌స్టేషన్లో ఓపెన్‌హౌజ్ ప్రదర్శన : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,అక్టోబర్ 23,(ప్రభాతవార్త

విధి నిర్వాహణలో బాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునేందుకుగాను 23 నుండి 31వరకు అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో బాగంగా గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్లో విద్యార్థులకు



ఓపెన్‌హౌజ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ... .విద్యార్థులకు చట్టాలు,ఆయుధా మీద అవగాహణ కోసం ఓపెన్‌హౌజ్ కార్యక్రమంతో పోలీసులు శాంతి భద్రతలు కాపాడటం కోసం పోలీస్‌శాఖ ఎంతో కష్టపడ్తుందని,పోలీసులు వేసుకున్న యూనిఫాం పోలీసులకు గౌరవం అయితే చేతిలో పట్టుకున్న ఆయుధమే పోలీసుల బలం అని వివరించారు.పోలీసులు శాంతి భద్రతలు కాపాడటం కోసం వాడే ఆయుధాలతోపాటు పరికరాలు ఏలా పనిచేస్తాయి,రక్షణ పరికరాల గురించి,ఖైదీలను బందించే బంది ఖానాల గురించి చూపించి వివరిస్తుండటంతో విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్‌లో నవీన్‌యాదవ్ గెలుపు ఖాయం

నెల్లికుదురు,అక్టోబర్ 23, (ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లిహిల్స్ ఎన్నికలల్లో కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు ఖాయమని మండలంలోని నైనాల మాజీ ఎంపిటీసి,రాష్ట్ర ఎంపిటీసి సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర



కిసాన్ కాంగ్రేస్ కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ అన్నారు.గురువారం 'ప్రభాతవార్తతో' మాట్లాడుతూ...జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మదురానగర్‌లో కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర ఛైర్మెన్ అన్వేష్‌రెడ్డి,వైస్ ఛైర్మెన్ ఆదిరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న క్రమంలో గత పదేండ్లలో కనీసం రేషన్‌కార్డు కూడ ఇవ్వలేదని,కానీ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమం కోసం కాంగ్రేస్ పార్టీ చేపట్టిన రేషన్‌కార్డులు,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటి తలుపుతడ్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తూ,కాంగ్రేస్ పార్టీకి ప్రజలు బ్రహ్మారథం పడ్తున్నారని,ప్రజల స్పందన చూస్తున్న మాకు జూబ్లిహిల్స్‌లో నవీన్‌యాదవ్ గెలుపు ఖాయమనే దీమా వ్యక్తమౌతుందన్నారు.

# ధాన్యం సేకరణపై అవగాహన సదస్సు

నెల్లికుదురు, అక్టోబర్ 23,(ప్రభాతవా

మండలంలో త్వరలో ప్రారంభించనున్న వరి ధాన్యం సేకరణపై గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేష్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహనా సదస్సు కు మండల ప్రత్యేక అధికారి



మరియన్న హాజరైనా కార్యక్రమంలో మాట్లాడుతూ... రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాలలో తూకం, నాణ్యత పరీక్షలు పారదర్శకంగా జరగాలని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.మండలంలోని ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సీజన్‌లో 17 కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు నిర్ణయించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గారు, ఏఈఓలు, జెపిఓ లు, పిఏసిఎస్ సి ఈ ఓ లు,ఐకెపి ఏపిఎం, ఇన్‌ఛార్జ్‌లు, టాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్ గౌడ్....

తొర్రూరు అక్టోబర్ 23 (ప్రభాతవా

ట్రస్మా ఆర్గనైజింగ్ మహబూబాబాద్ జిల్లా సెక్రటరీగా తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు యాకాంతం గౌడ్ తెలిపారు. గతంలో రమేష్ గౌడ్ చేసిన సేవలను గుర్తించి ట్రస్మా సమావేశంలో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.రమేష్ ప్రస్తుతం వికాస్ ఉన్నత పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గా పని చేస్తూ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ట్రస్మా జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు. అనంతరం ఎన్నికైన రమేష్ ను గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాయపల్లి యాకయ్య గౌడ్,దీకొండ శ్రీనివాస్ గౌడ్,జలగం శ్రీనివాస్ గౌడ్,బాలగాని నరసయ్య గౌడ్, కొండం జనార్దన్ గౌడ్, చిరగాని రమేష్ గౌడ్, పులి ముత్తిలింగం గౌడ్,అనేపురం వెంకన్న గౌడ్, పెరుమాళ్ళ వెంకన్న గౌడ్, పెరుమాళ్ళ రమేష్ గౌడ్,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు దేవేందర్ రెడ్డి,నరేష్ రెడ్డి, రవీంద్రనాథ్ లు అభినందించారు.



# తొర్రూరు వార్త

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

తొర్రూరు అక్టోబర్ 23 (ప్రభాతవా

కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని హైదరాబాద్ లెప్రసీ క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుజాత తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ నల్లకుంటలోని ప్రభుత్వ హైదరాబాద్ లెప్రసీ




క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుజాత, జూనియర్ మెడికల్ ఆఫీసర్ సుష్మ లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ...కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు.లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చన్నారు వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్ల తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందనాదేవి, వైద్యులు డాక్టర్ మీరాజ్,డాక్టర్ మానస, సిహెచ్ఓ గ్ కుసుమ విద్యాసాగర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి,పిడిఎంఓ,ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పట్టా అవగాహన కలిగి ఉండాలి ఎస్సై సురేష్

నరసింహుల పేట అక్టోబర్23 (ప్రభాతవార్త

చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సురేష్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించి చట్టాలు విధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలాజీ మమత ఉషశ్రీ ప్రవీణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి, మొక్కజొన్న కొనుగోలు ఆలస్యం..!

## కొనుగోలు కేంద్రం ప్రారంభం కాకపోవడంతో ప్రైవేటు వ్యాపారుల ఆడిందే ఆట పాట

నరసింహులపేట అక్టోబర్23 (ప్రభాతవార్త

గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి వానాకాలం ప్రారంభం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతు సాగు చేసిన పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. అకాల వర్షాలతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల రైతులు సాగు చేసిన పత్తి పంట మరియు మొక్కజొన్న పంటలు జాలు పడడంతో పాటు కాసిన కాయలు, మొక్కలు కూడా కుళ్ళి పోవడంతో కేవలం ఒక ఎకరానికి పత్తి పంట మూడు నుండి నాలుగు కింటల్లోపే రైతులకు పంట దిగుబడి రావడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడం ఒకవైపు ప్రభుత్వం మద్దతు కొనుగోలు చేసే కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఈ సంవత్సరం సుమారు 6,200 ఎకరాల్లో పంటను సాగు చేశారు. పంట సాగుచేసిన కాస్తకోస్తా పంట చేతి కందినప్పటికి, పెట్టిన పెట్టుబడి కోసం మద్దతు ధర కోసం అమ్ముదానికి సిద్ధమైనప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి తీవ్రమైన నష్టం ఏర్పడుతుందని, ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వానికి చెడుపేరు తెస్తే సహించేది లేదు

## పనితీరు మార్చుకోకుంటే పనిష్మెంట్ తప్పదు

## సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వార్నింగ్

## 36 మందికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

గ్రామస్థాయి ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వానికి చెడు పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని, అభివృద్ధి పథకాల అమలుకు చిత్తశుద్ధితో పారదర్శకంగా పని చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. కొంతమంది ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇప్పటికైనా వారి పనితీరు మార్చుకోకుంటే ఇంటికి పంపించడం ఖాయమని వార్నింగ్ ఇచ్చారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మండలంలో వివిధ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్షించారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది పంచాయతి కార్యదర్శుల పనితీరుపై తనకు ప్రజల నుండి ఫిర్యాదులందుతున్నాయన్నారు. పాలకవర్గాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో పరిస్థితులపై ప్రతి ఒక్కరు ఎవరికి వారే సర్పంచ్‌లుగా వ్యవహరిస్తూ తనను ప్రశ్నిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతి కార్యదర్శులు జాగ్రత్తగా, నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రజాపాలన ధరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేసి ధరఖాస్తుదారులు లబ్ది పొందేలా చూడాలన్నారు. ఆన్‌లైన్ చేయని కారణంగా గృహజ్యోతి పథకం ద్వారా కొంతమంది లబ్దిపొందడంలేదని తనకు ఫిర్యాదులందాయన్నారు. ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన భాధ్యత పంచాయతి కార్యదర్శులపై ఉందన్నారు. అదేవిధంగా నూతనంగా విధుల్లో చేరిన గ్రామ పాలనాధికారులు తమకు కేటాయించిన నోడల్ గ్రామాల్లోనే ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా తమ విధి నిర్వహణ కొనసాగించాలన్నారు. ఏ చిన్న తప్పిదం జరిగినా చర్యలు తప్పవన్నారు. గత ప్రభుత్వం ట్రీమ్‌లైన్ పేరుతో రెవెన్యూశాఖను భ్రష్టు పట్టించిందని, దానిని సక్రమ మార్గంలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. రైతులు ధరణి ద్వారా ఎదుర్కొన్న సమస్యలు నేడు భూభారతి ద్వారా తొలిగిపోతున్నాయన్నారు. అధికారులు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. అర్హులైన రైతులందరికీ రెవెన్యూ పట్టాలు, అటవీ హక్కుపత్రాలు జారీ చేయాలన్నారు. సర్టిఫికెట్ల జారీ విషయంలో జాప్యాన్ని నివారించాలని, ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టి నెలల తరబడి కార్యాలయాల చుట్టు తిప్పుకుంటే చర్యలు తప్పవని అన్నారు. గుట్టు చప్పుడు కాకుండా ఎస్ఆర్ఎస్పీ కాలువల పూడికతీత పనులు చేపట్టడం పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు. పైపైన పనులు చేసి చేతులు దులుపుకున్నారని, తాను ఫీల్డ్ విజిట్ చేసి పనుల నాణ్యతను పరిశీలిస్తానని అన్నారు. గుండెంగ ప్రాంతంలో తరచుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్న పరిస్థితిపై విద్యుత్ అధికారులు ధృష్టి సారించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. పలు ఆవాస ప్రాంతాల్లో కొత్తగా విద్యుత్‌దీపాల ఏర్పాటుకు అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.5 కోట్లకు అంచనా పట్టికలు అందజేయాలని కోరినప్పటికీ విద్యుత్ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఇటీవల డిప్యూటి సిఎం తన నియోజకవర్గానికి కొత్తగా 3500 విద్యుత్ పోల్స్ మంజూరు చేసారని, మండలంలో అవసరమున్న మేరకు విద్యుత్‌లైన్లు వేసి ప్రజల గృహ విద్యుత్ అవసరాలను తీర్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రైతులు సాగు చేసుకుంటున్న పంటల దామాషాను బట్టి మాత్రమే యూరియా కేటాయింపు చేయాలన్నారు. ఈసారి మక్క సాగు ఎక్కువగా ఉన్నందున యూరియా డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు అవసరానికి మించి యూరియా ఖరీదు చేసి ఇళ్లల్లో నిల్వ పెట్టుకుంటూ తోటి రైతులకు ఇబ్బంది కలిగించొద్దని కోరారు. ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు ఉన్న రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలన్నారు. హక్కు పత్రాల విషయంలో అటవీ అధికారులు రైతులను కొంత ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులందుతున్నాయన్నారు. ఏది ఏమైనా అన్ని శాఖల అధికారులు భాధ్యతా యుతంగా పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి కృషి చేయాలని, సమీక్షా సమావేశంలో తాను కోరిన నివేదికలన్నింటినీ సంబంధిత అధికారులు వెంటనే తనకు అందజేయాలని కోరారు. ఇదిలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మందికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా లబ్దిదారులకు అందజేసారు. సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంసివిసి నరేష్‌రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి భవనాన్ని విశాలమైన ప్రదేశం లోనే నిర్మించాలి : బీజేపి

*కొత్తగూడ అక్టోబర్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రం లోని అంగడి ప్రాంగణం లో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆసుపత్రి భవనాన్ని గతంలో కేటాయించిన ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న స్థలం లోనే నిర్మించాలని బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పంచాయతీ పరిధిలో ఉన్న అంగడి స్థలంలో ఆసుపత్రి నిర్మాణం తగదని దానిని విశాలమైన ప్రాంతం లోనే నిర్మించాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా అన్ని వైద్య సదుపాయాలతో, నాణ్యతతో కూడిన ఆసుపత్రి భవన నిర్మాణం జరగాలని బీజేపీ పార్టీ కోరుకుంటుందని, అంతే కానీ అభివృద్ధి కీ మా పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. ఆలా కాకుండా ఒంటెద్దు పోకడతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగడి స్థలాన్ని గ్రామ సభ తీర్మానం లేకుండా, ప్రజలను విచారించకుండా ఆసుపత్రి కు శంకుస్థాపన చెయ్యడం సిగ్గుచేటు అని అన్నారు. ఎవరు అధికార పార్టీ తప్పులను ఎత్తి చూపితె వారిపై భౌతిక దాడులు చెయ్యడం హేయమైన చర్య అని, ఇలాంటి చర్యలను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం పరిధిలోని స్థలం లో ఇతర కార్యాలయాలు నిర్మాణానికి లేని అడ్డంకులు ఈ ఆసుపత్రి నిర్మాణానికి వస్తున్నాయని అని అనడం ఈ ప్రభుత్వం యొక్క అసమర్ధతకు నిదర్శమని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి,వజ్జ రవి, బీజేపీ సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గుగులోత్ స్వామి, గుగులోత్ రూప్లా ,చేవ్వ రాంచందర్,బాధవత్ లక్ష్మణ్ ,బోడ సుమన్,పున్నల్స భూపాల్ పాల్గొన్నారు.






# నవంబర్ 3న ఛలో ఏటూరు నాగారం

*గంగారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని,వారికి తెలంగాణ ప్రాంతంలో ఎస్టీ రిజర్వేషన్లు నిలిపివేయాలని తెలంగాణ ఆదివాసీ ప్రజా సంఘాల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 3న"ఛలో ఏటూరు నాగారం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జేఏసీ నేతలు తెలిపారు. వై జంక్షన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి,ఐటిడిఎ కార్యాలయం ముందు మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఆదివాసీల రిజర్వేషన్లు, హక్కులు, పిల్లల భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడుదా మన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో



ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, టీఏసి తీర్మానం లేకుండా, లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చారని ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(1)(2)కి విరుద్ధమని, లంబాడాలు తెలంగాణలో ఆదివాసీ ప్రజల హక్కులను ఆక్రమించి ఉద్యోగాలు,విద్య, ఉపాధి అవకాశాల్లో అధిక వాటా దక్కించుకున్నారని ఆరోపించారు. 1976 తర్వాత లంబాడాలు ,ఎస్టీ రిజర్వేషన్ పేరుతో గురుకులాల్లో అడ్మిషన్లు, ఉపాధ్యాయ నియామకాలు,పోలీస్ నియామకాలు,ఉన్నత విద్యా సంస్థల సీట్లలో అధిక వాటా దక్కించుకున్నారని, దీనిపై ప్రభుత్వాలు మాత్రం మోనం వహిస్తున్నాయని,లంబాడాలను నెత్తిన పెట్టుకుని ఆదివాసీలను అడవులకే పరిమితం చేస్తున్నాయని ఆరోపించారు.1971 జనాభా లెక్కల ప్రకారం లంబాడాలు తెలంగాణ ప్రాంతంలో ఎక్కడా ఎస్టీలుగా కనబడలేదని, ఇప్పుడు రాజకీయ లబ్ది కోసం వారిని ఎస్టీ జాబితాలో ఉంచి ఆదివాసీల హక్కులను అరుస్తున్నారన్నారు. నవంబర్ 3 న జరిగే మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ పునేమ్ శ్రీనివాస్, కన్వీనర్ రామణల లక్షయ్య, లీగల్ అడ్వైజర్, కుమారస్వామి, తుడుండెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, వట్టం కన్నయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణానికి అడ్డుపడితే ఊరుకోం

*కొత్తగూడ అక్టోబర్ 23 ప్రభాత వార్త*

కొత్తగూడలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆటంకాలు కలిగిస్తే ఊరుకునేలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకురాలు బడే నాగజ్యోతి మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 30 పడుకల ఆస్పత్రికి కృషి చేయలేదని, వారి కాలంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదని అన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పటివరకు 20 కోట్ల సిసి రోడ్లు మంజూరు అయ్యాయి మరో 18 కోట్లు సీసీ రోడ్లకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రంలో 12 కోట్లతో సెంట్రల్ లైటింగ్ కిలోమీటర్ల దూరం మంజూరు అయిందని అభివృద్ధి చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆస్పత్రి మంజూరై ఆరు నెలలు అవుతుందని నిధులు తిరిగి వెళ్తాయని, గ్రామస్తుల తీర్మానం మేరకు అంగడి స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కొంతమంది కుల రాజకీయాల కోసం అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, వారి పద్ధతి మార్చుకోవాలన్నారు. మంత్రి సీతక్క కొత్తగూడ గంగారం మండలాల అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు , మండల నాయకులు, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రధాని జోక్యం చేసుకోవాలి

నరేంద్ర మోడీకి బీసీ జాక్ లేఖ

*అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో జోక్యం చేసుకోవాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు. హన్మకొండ హరిత కాకతీయ హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో లేఖని విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్న బిల్లుపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం, రిజర్వేషన్లు తగ్గిపోయిన పరిణామాలు లేఖలో వివరిస్తూ రాజకీయ ప్రాతినిధ్యంలో ఎంబీసీ లకి సంచార జాతులకి జరిగిన అన్యాయాన్ని కూడా లేఖ ద్వారా ప్రధానమంత్రి కి తెలియజేసినారు. తమిళనాడు తరహాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 69 శాతం రిజర్వేషన్లని చట్టబద్ధం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన విధంగానే తెలంగాణ స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధానిగా మీరు జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని డాక్టర్ శేషు తెలియజేసినారు. మహిళా బిల్లు సమస్యని ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించిన విధంగానే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల కోసం చూపిన చొరవ విధంగానే తెలంగాణలో బీసీల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధాని జోక్యం చేసుకొని బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లను సాధించటానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని రిజర్వేషన్ల కోసం పార్లమెంటును వేదికగా చేసుకొని పోరాడి రిజర్వేషన్లను



సాధించాలని అభిప్రాయపడినారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తరువాత రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదనే నిబంధనకి అర్థం లేదు కాబట్టి 50 శాతం పరిమితిని ఎత్తివేసి బిసి రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. లేఖలో రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి సంబంధించిన పూర్తి వివరాలు లేఖ ద్వారా అందజేశాం కాబట్టి రిజర్వేషన్ల విషయంలో ప్రధాని జోక్యం చేసుకుంటారని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ధారబోయిన సతీష్, ఎదునూరి రాజమోళి, ఎంబీసీ నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్, కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, బుట్టి శ్యామ్ యాదవ్, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, దామెరకొండ కొమరయ్య, వేణు చారి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక హాస్పిటల్ ను సందర్శించిన ఆర్టీసీ ఎండి వై. నాగిరెడ్డి

స్వాగతం పలికిన సీఎమ్ఓ శైలజ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్

*అక్టోబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:గురువారం ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తార్నాక హాస్పిటల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా తార్నాక హాస్పిటల్ లో ఉన్న ఆపరేషన్ థియేటర్, మరియు స్కానింగ్ ఇతర విభాగాలను పరిశీలించారు. కార్మికులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని ఆరా తీశారు. ఇన్ పేషంట్ల వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్య సేవలు సరిగా అందుతున్నాయా లేవా లేవా అని హాస్పిటల్ ఉన్న పేషంట్లను అడిగారు. ఆర్టీసీ కార్మికులకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడాలని తారక హాస్పిటల్ డాక్టర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి తార్నాక హాస్పిటల్ సూపరింటెండెంట్ అండ్





సిఎంఓ శైలజా మూర్తి, హాస్పిటల్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎండి ఆఫీస్ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉష, ఎండి విజిలెన్స్ అధికారి మహంకాళి రామ్మూర్తి, మరియు తార్నాక హాస్పిటల్ డాక్టర్ల బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్య నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత

-కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

-మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్

*మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చే బాధ్యత అందరిపై ఉందని మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జి.మల్లేశ్వరి ఆదేశాలతో మిషన్ పరివర్తన్‌లో భాగంగా గురువారం పలిమెల కేజీబీవీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, బాలల హక్కుల సమస్యలు, చట్టాలపై చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల వినియోగం సమాజాన్ని ముఖ్యంగా యువతను నాశనం చేస్తుందని, కావున మాదకద్రవ్యాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాగాస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై ఆ దిశగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు వాడడం వలన శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల రవాణా విక్రయం జరిగితే తక్షణమే 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. సాధికారత ఇంచార్జ్ కో-ఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ..బేటి బచావో..బేటి పడావో పథకంపై విద్యార్థులకు బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన గురించి విద్యార్థులతో స్లోగన్, రైటింగ్ కాంపిటీషన్స్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఒక్కసారి మీ పాలన గురించి ఆలోచించు కేటీఆర్

మీ సొంత చెల్లె మీ అవినీతి భాగోతాలను బయటపెట్టింది నాయిని రాజేందర్ రెడ్డి

*అక్టోబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేసిన కేటిఆర్ కు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి. ఉప ఎన్నికల నేపథ్యంలో ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్న కేటీఆర్, ఒక్కసారి మీ పాలన గురించి ఆలోచించు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి అన్నారు. మా ముఖ్యమంత్రి సమర్థతో ఏంటో మీ కుటుంబం మొత్తం చూసింది, మీ పాలనలో ఎమ్మెల్యేలను, మంత్రులను ఏ మేరకు గౌరవించారో ప్రజలు గమనించారు. దళిత నాయకుడు అని చూడకుండా ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలిగిస్తే సొంత పార్టీ దళిత నేతలు మాట్లాడిన దాఖలాలు లేవు. సమర్థులైన అధికారులను పక్కనపెట్టి రిటైర్డ్ అధికారూలతో పాలన చేసిర్రు. నీ సొంత చెల్లె మీ అవినీతి బాగోతలను బయటడితే మాట్లాడిన దాఖలాలు లేవు.మీ మాటలను తెలంగాణ సమాజం అసైహించుకుంటుంది. మా ముఖ్యమంత్రిని విమర్శిస్తే గొప్పోడిని అయితననుకోవడం నీ అవివేకం. పోలీసులు అసమార్థులు అంటున్నావే, రానున్న రోజుల్లో తెలంగాణ పోలీస్ లు సమర్థుల, అసమార్థుల చూపిస్తారు...

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

-సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

-భూపాలపల్లిలో ఘనంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

-విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు

*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంనకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు నిర్వహించబడింది. జిల్లాలోని 7 పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు. డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై సవివరంగా వివరించి మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ కిట్లు, స్పీడ్ లేజర్ గన్, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోధక పరికరాలు వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. పోలీస్ అధికారులు మాట్లాడుతూ..పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త: ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వలన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడం అబార్షన్ కావడం జరుగుతుందని అన్నారు. రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దత్తాయి పెల్లి డాక్టర్ రామారావు ఎస్ శేఖర్,ఎల్ ఎస్ ఏ రాఘవేందర్,ఎండి శంషుద్దీన్ ,గోపాలమిత్రలు ఎన్ వీరు,తలారి బాలేష్, రైతులు పాల్గొన్నారు.

## నేర విధానాలు మారాయి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ భాస్కరరావు



యాదగిరిగుట్ట అక్టోబర్ 23,ప్రభాతవార్త : ఆధునిక సాంకేతిక యుగంలో నేర ప్రవృత్తి మారింది.కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నేరస్తుల మోసాలకు బలికాకుండా స్వీయరక్షణ పెంపొందించుకోవాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కరరావు సూచించారు.యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పెద్ద కందుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు సీసీ కెమెరాల యొక్క విశిష్టతను చైన్ స్నాచింగ్ గురించి,సైబర్ క్రైమ్ గురించి అవగాహన కలిగించి సోషల్ మీడియా వల్ల జరుగుతున్న ఫ్రాడ్స్ మరియు డిజిటల్ అరెస్ట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించి అట్టి ఫ్రాడ్స్ బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేసి,గ్రామ యువకులు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి సంఘటనలు జరిగినచో పోలీసు వారికి సమాచారం ఎలా ఇవ్వాలి అని 112 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



యాదగిరిగుట్ట,అక్టోబర్23,ప్రభాతవార్త: మాసాయిపేట గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పి సీఈవో శోభారాణి గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది ని ఆదేశించారు. గురువారం మాసాయిపేట గ్రామాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి గ్రామంలోని ప్రాథమిక అంగన్వాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని స్టాకును పరిశీలించారు.పిల్లలతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు యాదగిరిగుట్ట లోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. సంతోషం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్



నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త నెక్కొండ మండలం మైబునాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమ్లా నాయక్, రెడ్లవాడ మాజీ సర్పంచ్ హేమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు

కారేపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త మండల కేంద్రమైనకారేపల్లి గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్ లో గురువారం అయ్యప్ప దీక్షాదారులు పీఠం ఏర్పాటు చేసి మండల దీక్షను ప్రారంభించారు. 27 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి పీఠం వద్ద పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు గురు స్వాములు గుగులోత్ రాందాస్, కేతిమాల శీను,సంగు సాయి, పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి పీఠానికి వంట సామాగ్రి వితర కారేపల్లి గంగమ్మ తల్లి ఆలయసమీపంలోని కమ్యూనిటీ హాల్లో కారేపల్లి అయ్యప్ప భక్త బృందం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పీఠం లో స్వాములకు నిత్య అన్నదానానికి అవసరమైన వంట సామాగ్రిని దాతలు గురువారం వితరణ చేశారు దాతలు అప్పల శేఖర్ లక్ష్మి, కొరుప్రోలు శ్రీ రామారావుసునంద, మొరిశెట్టి శంకర్ నారాయణ, సంద్రు సుధీర్, చిక్క శ్రీనివాస్ త్రివేణి, ఖమ్మం శ్రీ సాయి బాలాజీ మెడికల్, సాయి లక్ష్మి మెడికల్స్, మహేశ్వర మెడికల్స్, ఇల్లందు యతేంద్రనాథ్ నీలిమ లు స్టవ్, డెకిషలు ఇతర వంటకు అవసరమైన సామాన్లు అందించారు. కారేపల్లి హాతి ఎలక్ట్రికల్స్ ముఖీమ్ అబ్దుల్, ఒరుగంటి రాజు లు 10 కుర్చీలను వితరణ చేశారు.

## ముచ్చర్ల చెక్ పోస్ట్ లో పత్తి తేమ మిషన్ ఏర్పాటు




కారేపల్లి: అక్టోబర్ 23 ప్రభాతవార్త ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధిలోని ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద పత్తి తేమ శాతం కొలుచు మిషన్ ఏర్పాటు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పత్తి రైతుల సౌకర్యార్థం ముచ్చర్ల చెక్ పోస్ట్ నందు ఏర్పాటు చేసిన మార్చర్ మీటర్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ లో పత్తి అమ్ముటానికి వెళ్ళు రైతులు పత్తి తేమ శాతంను ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేసుకోవచ్చన్నారు. తేమ శాతం వచ్చిన తర్వాతనే సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

## కేజీబీవీని సందర్శించిన తహసిల్దార్

కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



పాత లింగాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యాన్ని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం సందర్శించారు. స్టాక్ రిజిస్టర్‌లను పర్యవేక్షి ం చారు. విద్యాల యం పరిసరాల పరిశుభ్ర తను పరిశీలిం చారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి మెనూ అమలును పరిశీ లించారు.

## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి




నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రామకృష్ణ తెలిపారు. వరంగల్ ఓసీటీ మైదానంలోని బుధవారం నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నర్సంపేట 9వ తరగతిలో చదువుతున్న విద్యార్థులు అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో జీ.అజయ్, వీ.నాగరాజు ఎంపికయ్యారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, రూప్నీ, రామకృష్ణ, రాజేష్, ఖాజాపాషా, సురేందర్, చంద్రమోహన్, మానస, కౌసల్య తదితర విద్యార్థులు అభినందించారు.

## అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు



దుగ్గొండి, అక్టోబర్ 23, ప్రభాతవార్త అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని బీసీల హక్కులు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గవర్నర్ అలసత్వాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ జేఏసీ చైర్మన్ బందారు ప్రకాష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ లను దుగ్గొండి మండలంలోని వారి నివాసాల వద్ద ఉదయం ఆరు గంటలకు అరెస్టు చేసి దుగ్గొండి మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కడారి సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఇటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ నిర్వహించబోయే ప్రతి కార్యక్రమాలకు బీసీ లు చురుకుగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాలు ఆపబోమని తెలిపారు. ఇక ముందు జరగబోయే కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీలు అందరూ ఐకమత్యంతో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



పింజరమడుగు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య,పశు సమర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షి ంచారు. పాడి రైతులకు గాలికుంటు టీకాల ప్రాధాన్యత ను వివరించారు. జిల్లా పశు వ్యాధి నిర్ధారణ అధికారి డాక్టర్ అరుణ వారి బృందం గేదెలు,ఆవుల నుండి ముంద స్తుగా రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.నాగులు, ట్రైనీ డాక్టర్లు,సిబ్బంది రాంబాబు, శిరీష, వంశి, జానీ, ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.